# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక

తెలుగు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 07 జూన్, 2025 | సంపుటి : 04 / సంచిక : 126/ పేజీలు : 8 / వెల : రూ.5/-





వచ్చిందదోయ్ వాన కబురు..

## మోదీకి కెనడా ప్రధాని ఫోన్..

# జీ-7కు ఆహ్వానం

- ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కెనడా ప్రధాని మార్క్ కార్నీ శుక్రవారంనాడు ఫోన్
- ఈనెల 15 నుంచి 17 వరకూ ఆల్బెర్టాలో జరుగనున్న జీ7 సదస్సుకు హాజరుకావాల్సిందిగా ఆహ్వానం
- కెనడా ప్రధాని మార్క్ జె కార్నే నుంచి ఫోన్ రావడం సంతోషంగా ఉంది
- ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన సాధించిన విజయానికి అభినందనలు
- ఈ ఏడాది ద్వితీయార్ధంలో కననాస్కిన్‌లో జరగనున్న జీ7 సదస్సుకు ఆహ్వానించిందుకు కృతజ్ఞతలు
- మార్క్ కార్నీ సారథ్యంలోని కెనడా ప్రభుత్వం జీ-7 సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది





శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా ఇండియా-కెనడా గౌరవించుకుంటూ, పరస్పర ప్రయోజనాలు పొందే దిశగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తాయని మోదీ చెప్పారు. జీ7 సదస్సులో మార్క్ కార్నీతో సమావేశానికి ఎదురుచూస్తున్నట్టు తెలిపారు.

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి కెనడా ప్రధాని మార్క్ కార్నీ శుక్రవారంనాడు ఫోన్ చేశారు. ఈనెల 15 నుంచి 17 వరకూ ఆల్బెర్టాలో జరుగనున్న జీ7 సదస్సుకు హాజరు కావాల్సిందిగా ఆహ్వానించారు. ఈ విషయాన్ని ప్రధాని మోదీ ఒక ట్వీట్‌లో తెలియజేశారు. "కెనడా ప్రధాని మార్క్ జె కార్నే నుంచి ఫోన్ రావడం సంతోషంగా ఉంది. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఆయన సాధించిన విజయానికి అభినందనలు. ఈ ఏడాది ద్వితీయార్థంలో కననాస్కిన్‌లో జరగనున్న జీ7 సదస్సుకు ఆహ్వానించిందుకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను" అని మోదీ ఆ ట్వీట్‌లో పేర్కొన్నారు. శక్తివంతమైన ప్రజాస్వామ్య దేశాలుగా ఇండియా-కెనడా గౌరవించుకుంటూ, పరస్పర ప్రయోజనాలు పొందే దిశగా రెట్టించిన ఉత్సాహంతో పనిచేయనున్నట్టు చెప్పారు. జీ7 సదస్సులో మార్క్ కార్నీతో సమావేశానికి

..2వ పేజీలో

## తెలంగాణను అభివృద్ధి పథంలో...

# నడిపిస్తున్నాం

### రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం

- యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం...
- కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం
- యాదగిరిగుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం
- ఎవరు అడ్డం పడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం
- గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం
- సబర్మతి, గంగా నదులు ప్రక్షాళన చేసుకోవచ్చు..
- మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా?
- బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది
- వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం
- పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారు
- రూ.8లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు
- విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టనపెట్టుకున్నారు
- రూ.20లక్షల కోట్లు ఉంటే రూ.2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు
- కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా..: సీఎం రేవంత్‌రెడ్డి

**భువనగిరి :** తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో రూ.1500 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సభలో సీఎం మాట్లాడారు. "యాదాద్రిని తిరిగి యాదగిరిగుట్టగా మార్చాం. కొండపై భక్తులు నిద్రించేలా.. ఆటోలు నడిచేలా చేస్తాం. 60 కిలోల బంగారంతో ఆలయ గోపురం నిర్మాణం చేపట్టాలని నిర్ణయించాం. టీటీడీ బోర్డు మాదిరిగా తెలంగాణలోనూ వైటీడీ ఏర్పాటు చేశాం. యాదగిరి గుట్టలోని విద్యాసంస్థలను వర్సిటీ స్థాయికి అభివృద్ధి చేస్తాం. ఎవరు అడ్డం పడినా సరే.. మూసీ ప్రక్షాళన చేసి నల్గొండ రైతులను ఆదుకుంటాం. గోదావరి జలాలతో మూసీ నదిని నింపుతాం. సబర్మతి, గంగా నదులు





తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు.

ప్రక్షాళన చేసుకోవచ్చు.. మూసీ నదిని మాత్రం ప్రక్షాళన చేయకూడదా? బంగారు తెలంగాణ ముసుగులో పదేళ్లు దోచుకున్న వాళ్లా నన్ను ప్రశ్నించేది. వాసాలమర్రి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని ఇళ్లన్నీ కూలగొట్టారు. ఆ తర్వాత కేసీఆర్ ఆ గ్రామాన్ని పట్టించుకోలేదు. పదేళ్లు దోచుకొని రాష్ట్రాన్ని రావణ కాష్టంలా మార్చారు. రూ.8లక్షల

..2వ పేజీలో





# బ్లాక్‌బస్టర్ ఫ్రైడే..

### ఆర్బీఐ ఎఫెక్ట్, ఒక్క రోజులో 3.5 లక్షల కోట్లకు పైగా లాభం

ఆర్బీఐ తాజా నిర్ణయాలతో భారత స్టాక్ మార్కెట్లు ఇవాళ రెచ్చిపోయాయి. ఇవాళ ఒక్క రోజులో 3.5 లక్షల కోట్లకు పైగా మదుపర్ల సంపద పెరిగింది. ఇక, ఆర్బీఐ తాజా నిర్ణయాలు 9.5లక్షల కోట్ల డబ్బు వ్యవస్థలోకి తీసుకువచ్చాయి.

ఇవాళ భారత స్టాక్ మార్కెట్లు బ్లాక్‌బస్టర్ ఫ్రైడేని చవిచూశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (RBI) రెపో రేటు తగ్గింపుతో నిఫ్టీ 25,000 మార్క్ దాటింది. బ్యాంక్ నిఫ్టీ అయితే, ఏకంగా రికార్డు గరిష్ట స్థాయికి చేరుకుంది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఊహించిన దానికంటే ఎక్కువ రెపో రేటు తగ్గింపుతో పాటు నగదు నిల్వ నిష్పత్తి (CRR) Cash Reserve Ratio తగ్గింపుతో ఇవాళ (జూన్ 6)న భారత బెంచ్‌మార్క్ సూచీలు మూడవ సెషన్‌లోనూ లాభాలు మూటగట్టుకున్నాయి. ఇక, నిఫ్టీ మూడు వారాల్లో ఉత్తమ ట్రేడ్ డే ను నమోదు చేసింది. శుక్రవారం వారాంతంలో మార్కెట్లు ముగిసే సమయానికి సెన్సెక్స్ 746.95 పాయింట్లు లేదా 0.92 శాతం పెరిగి 82,188.99 వద్ద ఉంది. నిఫ్టీ 252.15 పాయింట్లు లేదా 1.02 శాతం పెరిగి 25,003.05 వద్ద ఉంది. ఇక, నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1.2 శాతం పెరగగా, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 0.8 శాతం పెరిగాయి. ఇక, బిఎస్ఇ-లిస్టెడ్ కంపెనీల

..2వ పేజీలో

ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టామని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ తెలిపారు. పకడ్బందీగా పరీక్షలు ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు చెప్పారు. ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహించి టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని స్పష్టం చేశారు. పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించామన్నారు. మొట్టమొదటి సారిగా నాలుగు వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించామని గుర్తు చేశారు. నూరుశాతం అక్షరాస్యత కోసం ప్రాజెక్ట్ అ-ఆ (అక్షర ఆంధ్ర) ప్రారంభించినట్లు వెల్లడించారు. విద్యాశాఖ అధికారులతో మంత్రి నారా లోకేశ్ సమీక్ష నిర్వహించారు.



## ఇకపై ఏటా డీఎస్సీ నిర్వహించి...

# టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం

### ఏడేళ్ల తర్వాత విజయవంతంగా మెగా డీఎస్సీ చేపట్టాం

- పకడ్బందీగా పరీక్షలు ప్రారంభించిన యంత్రాంగానికి అభినందనలు
- పారదర్శకంగా బదిలీలు, ప్రమోషన్ల ప్రక్రియ కూడా ప్రారంభించాం
- మొట్టమొదటి సారిగా నాలుగు వేల మందికి స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతి కల్పించాం
- నూరుశాతం అక్షరాస్యత కోసం ప్రాజెక్ట్ అ-ఆ (అక్షర ఆంధ్ర) ప్రారంభించాం
- మంత్రి నారా లోకేశ్


## జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం...

# ప్రారంభమైంది

### రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీ

- దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడి
- ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుంది
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

**అమరావతి:** ప్రధాని మోదీ నాయకత్వంలో జమ్మూకశ్మీర్‌లో కొత్త పురోగతి యుగం ప్రారంభమైందని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. సవాళ్లతో కూడిన భూభాగంలో రెండు కీలక ప్రాజెక్టులను విజయవంతంగా పూర్తి చేసి దేశానికి అంకితం చేసిన మోదీని అభినందిస్తున్నట్లు చెప్పారు. చినాబ్ బ్రిడ్జ్.. ప్రపంచంలోనే ఎత్తయిన రైలు ఆర్చ్ వంతెన కాగా.. దేశంలోనే మొట్టమొదటిసారిగా తీగలతో అనుసంధానించిన అంజీ రైల్వే వంతెనను నిర్మించినట్లు వెల్లడించారు. ఉధంపూర్-శ్రీనగర్-బారాముల్లా రైలు లింక్ ఆధ్యాత్మిక పర్యాటకాన్ని మెరుగుపరుస్తుందని, జీవనోపాధి అవకాశాలను సృష్టిస్తుందని అభిప్రాయపడ్డారు. వందేభారత్ రైళ్ల ద్వారా అన్ని వాతావరణ పరిస్థితుల్లో మాతా వైష్ణోదేవి కొలువైన కట్‌ఢా నుంచి శ్రీనగర్ వరకు రైలు కనెక్టివిటీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.



సూర్య



# తెలంగాణను అభివృద్ధి పథంలో నడిపిస్తున్నాం

**(మొదటిపేజి తరువాయి)** కోట్లు అప్పులు చేసి రాష్ట్రాన్ని దివాళా తీశారు. విద్యార్థులు, రైతులు, ఉద్యమకారులను పొట్టనపెట్టుకున్నారు. పేదలను తప్పుదోవ పట్టించి ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారు. రూ. 20లక్షల కోట్లు ఉంటే రూ. 2వేల కోట్లతో ఎస్ఎల్‌బీసీ పూర్తి చేయలేదు. పదేళ్లలో ఏ ఒక్క ప్రాజెక్టు పూర్తి చేయలేదు. యాదగిరిగుట్ట వద్ద అపచారానికి మూల్యం చెల్లించుకున్నారు. పాపాలు చేసినందునే మీ పరిస్థితి ఆ విధంగా మారింది. తమ పార్టీలో




దెయ్యాలుచేరాయని ఆ పార్టీ నాయకురాలే చెప్పారు. జవాబివ్వలేక దెయ్యాల నేత ఫాంహౌస్‌లో నిద్రపోతున్నారు. బీఆర్ఎస్ కాదు.. డీఆర్ఎస్.. దెయ్యాల రాజ్యసమితి. కొరివి దెయ్యాలను తరిమికొట్టే బాధ్యత నేను తీసుకుంటా. అందుకు కార్యకర్తల సహకారం కావాలి" అని రేవంత్‌రెడ్డి అన్నారు. సభలో మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సీతక్క, దామోదర రాజనర్సింహ, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## పేదరిక అంచనాల పెరుగుదల..

**ప్రపంచ బ్యాంకు కీలక మార్పులు**

**ప్రపంచ బ్యాంక్ తీవ్ర పేదరికానికి సంబంధించి కీలక విషయాలపై ఓ నివేదిక ఇచ్చింది. దీనిలో అతి పేదరికం స్థాయిని పెంచడంతోపాటు పలు అంశాలను ప్రస్తావించింది. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.**

ప్రపంచ వ్యాప్తంగా పేదరికం గురించి ప్రపంచ బ్యాంక్ కీలక మార్పులను ప్రకటించింది. ఈ క్రమంలో ప్రపంచ బ్యాంక్ అతి పేదరికం స్థాయిని తాజాగా కొంత పైపైకి తీసుకెళ్లింది. దిగువ ఆదాయం ఉన్న దేశాల రేఖను రోజుకు 2.15 అమెరికన్ డాలర్ల నుంచి 3 డాలర్లకు పెంచింది. మధ్యస్థాయి ఆదాయం ఉన్న దేశాల (lower-middle-income countries) రేఖ 3.65 డాలర్ల నుంచి 4.20 డాలర్లకు పెరిగింది. అలాగే, ఉన్నత-మధ్య స్థాయి ఆదాయ దేశాల (upper-middle-income countries) అంకె 6.85 డాలర్ల నుంచి 8.40 డాలర్లకు చేరింది.

**నిజమైన స్థాయి మాత్రం..** ప్రపంచ బ్యాంక్ తెలిపినట్లుగా దీనిని పెంచినప్పటికీ, ఇది ప్రపంచంలో అత్యంత పేద దేశాల్లో ఉన్న అతి పేదరిక అవసరాలను తీరుస్తుందని వెల్లడించింది. ఈ కొత్త మార్పు మనం ప్రస్తుతం ఎదుర్కొంటున్న పేదరిక సమస్యల నిజమైన స్థాయిని పూర్తిగా ప్రతిబింబించలేదని కూడా ప్రస్తావించింది. ప్రపంచ బ్యాంక్ అతి పేదరిక స్థాయిని అంచనా వేయడానికి 1990 నుంచి ఒక స్థిరమైన పద్ధతిని అనుసరిస్తోంది. 2001లో మొదటిసారి ఈ అతి పేదరిక రేఖను అప్‌డేట్ చేయడం మొదలుపెట్టింది. ఆ తర్వాత 2008, 2015, 2022లో పునర్నిర్దేశం చేసింది.

**అంచనా వేయడంలో మార్పులు...** ప్రపంచ బ్యాంక్ ప్రకారం 1990 నుంచి ప్రపంచంలో 1.5 బిలియన్ (150 కోట్ల) మంది పేదరికం నుంచి బయటపడ్డారు. ఇది చాలా పెద్ద విజయని చెప్పుకోవచ్చు. కానీ గతంలో మాంద్యం సహా అనేక అంశాలు పేదరికంపై ప్రభావం చూపించాయి. అనేక దేశాల అధిక రుణభారం, యుద్ధాలు, వివాదాలు, బంగారం, వాతావరణ మార్పులు వంటి అంశాలు కూడా దీనిలో ఉన్నాయి. ఈ కారణాల వల్ల ప్రపంచవ్యాప్తంగా పేదరికాన్ని తగ్గించే ప్రక్రియ పడిపోయింది.

**ఇండియాలో మాత్రం..** ప్రపంచ బ్యాంక్ అంచనా ప్రకారం, ఇప్పటికీ 808 మిలియన్ల మంది అతి పేదరికంలో జీవిస్తున్నారు. ఈ స్థితి ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో ఉంది. 808 మిలియన్ల మంది ప్రధానంగా ఆఫ్రికన్, ఆసియా దేశాలలో ఉన్నారని నివేదిక తెలిపింది. ప్రస్తుత వృద్ధి రేటును బట్టి పేదరికాన్ని పూర్తిగా నిర్మూలించడానికి ఇంకా అనేక దశాబ్దాలు పడతుందని ప్రపంచ బ్యాంక్ హెచ్చరిస్తోంది. భారతదేశం ఈ విషయంలో గణనీయమైన విజయాన్ని సాధించింది. భారతదేశం 2011-12 నుంచి 2022-23 మధ్య అతి పేదరికం నుంచి 171 మిలియన్ల మందిని బయటపడేలా చేసింది. ప్రపంచ బ్యాంక్ ప్రకారం, భారతదేశం తక్కువ మధ్యస్థాయి ఆదాయ దేశం (lower-middle-income category)గా ఉంది.

### అన్నదాతని మోసం చేసి.. నకిలీ పురుగు మందులు, విత్తనాలు విక్రయిస్తున్న

## ముఠాల గుట్టు రట్టు..

**భారీగా ముడి సరుకులు స్వాధీనం..**

**నకిలీ పురుగు మందులు విత్తనాలతో అమాయక రైతులను మోసం చేస్తున్న పాపాత్ములు కటకటాల పాలయ్యారు.. వరంగల్ పోలీస్ కమిషనర్ పరిధిలో భారీ ఎత్తున నకిలీ విత్తనాలు పురుగుమందులను స్వాధీనం చేసుకున్న పోలీసులు వాటిని విక్రయిస్తున్న రెండు ముఠాలకు చెందిన వ్యక్తులను కటకటాల్లోకి పంపారు..**



రెండు వేర్వేరు ఘటనల్లో వరంగల్ పోలీసులు భారీ ఎత్తున నకిలీ విత్తనాలు, పురుగు మందులను గుర్తించారు. అమాయక రైతులను లక్ష్యంగా చేసుకోని ప్రముఖ కంపెనీల పేర్లతో పాటు, గడువుతీరిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు గుర్తించారు. రెండు ముఠాలకు చెందిన ఏడుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు, పరకాల, గీసుగొండ పోలీసులు సంయుక్తంగా అరెస్టు చేశారు. ఈ ముఠాల నుండి పోలీసులు సుమారు 63లక్షల 62వేల రూపాయల విలువ గల నకిలీ, కాలం తీరిన పురుగు మందులు, 166 కిలోల నకిలీ విత్తనాలు, 8వందల లీటర్ల గడ్డి మందులు, నకిలీ పురుగు మందుల తయారీకి అవసమయిన ముడి సరుకులు స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు అరెస్టుచేసిన వారిలో మేడ్చల్ మల్కాజిగిరి కి చెందిన జయదీప్ గౌతమ్, హైబరాబాద్ కు చెందిన ఆదిత్య , సంగారెడ్డి జిల్లాకు చెందిన విజయ్, సందీప్ రెడ్డి, వరంగల్ జిల్లాకు పరకాల కు చెందిన తిరుపతి, ములుగు ఘనపూర్ కు చెందిన అన్నం కుమారస్వామి, ఎలకుర్తి హవేలీకి చెందిన మర్రిరెడ్డి ఉన్నారు. పక్కా సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు, పరకాల పోలీసులు, వ్యవసాధికారులు సంయుక్తంగా కలిసి ప్రధాన నిందితుడు నాగారం చెందిన మాబొయిన తిరుపతి ఇంటిపై దాడులు చేశారు. ఈ క్రమంలో నకిలీ విత్తనాలు, కాలం తీరిన పురుగు మందులను పోలీసులు స్వాధీనం చేసుకొని నిందితుడిని పోలీసులు విచారించగా నిందితుడు ఇచ్చిన సమచారంతో పోలీసులు హైదరాబాద్ లోని మోహిదీపట్నం ప్రాంతంలో నకిలీ పురుగు మందులు తయారు చేస్తున్న గోదాంపై దాడి చేశారు.. ఈ క్రమంలో సుమారు 57లక్షల 44వేల రూపాయల విలువగల నకిలీ, కాలం తీరిన పురుగు మందులను స్వాధీనం చేసుకోవడంతో పాటు జయదీప్ గౌతం, ఆదిత్య,కుమార స్వామిలను పోలీసులు అరెస్టు చేసారు.

### ముఖ్యమంత్రిని చంపేస్తామంటూ

## బెదిరింపు ఫోన్ కాల్..

**పోలీసుల అలర్ట్‌తో..!**

**ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామని బెదిరింపు ఫోన్‌కాల్ రావడం తీవ్ర కలకలం రేపింది. ఘజియాబాద్ పోలీసులకు ఈ ఫోన్ కాల్ వచ్చింది. తరువాత ఫోన్ స్విచాఫ్ అయ్యింది. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బెదిరింపు ఫోన్ కాల్ ఎవరు చేశారన్న విషయంపై ఆరా తీస్తున్నారు. ఢిల్లీ సైబర్ సెల్ కూడా దీనిపై దర్యాప్తు చేస్తోంది.**



ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తాను చంపేస్తామని బెదిరింపు ఫోన్‌కాల్ రావడం తీవ్ర కలకలం రేపింది. ఘజియాబాద్ పోలీసులకు ఈ ఫోన్ కాల్ వచ్చింది. తరువాత ఫోన్ స్విచాఫ్ అయ్యింది. ఈ వ్యవహారంపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. బెదిరింపు ఫోన్ కాల్ ఎవరు చేశారన్న విషయంపై ఆరా తీస్తున్నారు. ఢిల్లీ సైబర్ సెల్ కూడా దీనిపై దర్యాప్తు చేస్తోంది. ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖ గుప్తాను హత్య చేస్తామంటూ ఆగంతకుడు బెదిరింపులకు పాల్పడ్డాడు. పోలీసు కంట్రోల్ రూమ్‌కు కాల్ చేయడం ద్వారా విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, రాత్రి 11 గంటల ప్రాంతంలో ఘజియాబాద్ పోలీసులకు %ూజ=% కాల్ వచ్చింది. కాల్ వచ్చిన వెంటనే పోలీసులు రంగంలోకి దిగారు. ఈ విషయాన్ని ఘజియాబాద్ పోలీసులు ఢిల్లీ పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పాటు, పోలీసులు ఈ విషయంపై దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో, కాల్ చేసిన వ్యక్తి ఫోన్ స్విచ్ ఆఫ్‌లో ఉన్నట్లు తేలింది. కాల్ చేసిన వ్యక్తి కోసం పోలీసులు గాలింపు ముమ్మరం చేశారు. మరోవైపు, ముఖ్యమంత్రికి బెదిరింపు తర్వాత భద్రతా సంస్థలు అప్రమత్తమయ్యాయి. కాల్ చేసిన వ్యక్తిని గుర్తించడానికి, అతని లోకేషన్ ట్రాక్ చేయడానికి సాంకేతిక సహాయం తీసుకుంటున్నారు. ఈ విషయం తీవ్రత దృష్ట్యా ఢిల్లీ పోలీసులు ముఖ్యమంత్రికి భద్రతను పెంచారు. దీంతో పాటు, ఢిల్లీ తోసహా ఇతర నగరాల పోలీసులు సంయుక్తంగా ఈ విషయంపై దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తు సంస్థలు కాల్ చేసిన వ్యక్తి నేపథ్యం, ఉద్దేశ్యాన్ని తెలుసుకోవడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇదిలా ఉండగా, రేఖ గుప్తా నేతృత్వంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఢిల్లీలో 100 రోజులు పూర్తి చేసుకుంది. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రేఖ గుప్తా అభివృద్ధికి ప్రాధాన్యత ఇచ్చారు. తన పదవీకాలంలో మొదటి 100 రోజుల్లో, రోడ్లు, మౌలిక సదుపాయాలు, ట్రాఫిక్ వ్యవస్థకు సంబంధించిన అనేక ముఖ్యమైన ప్రాజెక్టులు ప్రారంభించారు. రేఖా గుప్తా ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంతో మెరుగైన సమన్వయాన్ని ఏర్పరచుకోవడం ద్వారా అనేక అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేసింది. కేంద్రం మద్దతుతో, ఢిల్లీలో ప్రధాన రహదారులను వెడల్పు చేయడం, ఫ్లైఓవర్ల నిర్మాణం, శిథిలావస్థలో ఉన్న రోడ్ల పునర్నిర్మాణం పనులు వేగంగా జరుగుతున్నాయి. రాజధాని రింగ్ రోడ్డు, ఔటర్ రింగ్ రోడ్డుపై పెరుగుతున్న ట్రాఫిక్ ఒత్తిడి దృష్ట్యా, స్మార్ట్ ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థను అమలు చేస్తున్నారు. ఢిల్లీలో అభివృద్ధి పనులకు ఎటువంటి రాజకీయ అడ్డంకులు రాకూడదని ముఖ్యమంత్రి రేఖ గుప్తా స్పష్టం చేశారు. పెండింగ్ ప్రాజెక్టులకు ఆమోదం పొందడానికి ఆమె ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర రోడ్డు రవాణా మంత్రి నితిన్ గడ్కరీలతో అనేకసార్లు సమావేశాలు నిర్వహించారు. రాబోయే రోజుల్లో రవాణా వ్యవస్థ, డ్రైనేజీ, అనధికార కాలనీల పునరాభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం ప్రణాళిక వేసింది. రేఖ గుప్తా ప్రభుత్వ అభివృద్ధి విధానం, కేంద్రంతో సమన్వయం రాజధానికి కొత్త దిశను ఇస్తాయని ఢిల్లీ ప్రజలు ఆశిస్తున్నారు.


### మోదీకి కెనడా ప్రధాని ఫోన్..

## జీ-7కు ఆహ్వానం

**(మొదటిపేజి తరువాయి)** ఎదురుచూస్తున్నట్టు తెలిపారు. మార్క్ కార్నీ సారథ్యంలోని కెనడా ప్రభుత్వం జీ-7 సదస్సుకు ఆతిథ్యం ఇవ్వనుంది. 2019 నుంచి భారత ప్రధానిని ఫ్రాన్, యూకే, జర్మనీ, జపాన్, ఇటలీ దేశాలు జీ-7 సదస్సులకు ఆహ్వానిస్తు వచ్చాయి.

# బ్లాక్‌బస్టర్ ఫ్రైడే..

**(మొదటిపేజి తరువాయి)** మార్కెట్ క్యాపిటలైజేషన్ నిన్నటి రూ. 447.5 లక్షల కోట్ల నుండి రూ. 451 లక్షల కోట్లకు పెరగడంతో పెట్టుబడిదారుల సంపద ఒక్కరోజులో రూ. 3.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది. ఆర్‌బిఐ రెపో రేటును తగ్గించాలనే నిర్ణయం %జువీ×%లను తగ్గిస్తుందని అంచనా వేయడం, హోం లోన్స్ ఇచ్చే బ్యాంకు షేర్లకు ఊతం వచ్చింది. దీంతో బ్యాంకింగ్ స్టాక్స్ తోపాటు రియాల్టీ ఇండెక్స్ 4 శాతం పెరిగింది. దీంతోపాటు, బంగారు రుణాలకు సంబంధించి లోన్-టు-వాల్యూ నిష్పత్తి పరిమితిని 85%కి పెంచుతామని ఆర్‌బిఐ చెప్పడంతో గోల్డ్ ఫైనాన్సింగ్ కంపెనీల షేర్లు 5 నుంచి 7 శాతం వరకూ పెరిగాయి. ఆర్బీఐ తాజా నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థలోకి రూ. 2.5 లక్షల కోట్ల లిక్విడిటీని ఇంజెక్ట్ చేయడానికి దోహదపడింది. ఆర్బీఐ.. CRRని దశలవారీగా 100 బేసిస్ పాయింట్లు తగ్గించి 3%కి తీసుకురావడంతో ఇది సాధ్యమైంది. తద్వారా బ్యాంకుల దగ్గర నగదు నిల్వలు పెరిగి మరిన్ని రుణాలిచ్చేందుకు వీలవుతుంది. ఫలితంగా మార్కెట్లోకి మనీ మరింతగా వస్తుంది. ఇలా ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకూ ఆర్బీఐ 9.5లక్షల కోట్ల డబ్బును వ్యవస్థలోకి




తీసుకువచ్చింది. ఆర్బీఐ తాజా నిర్ణయాలతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగి కొత్త రికార్డు గరిష్ట స్థాయి 56,695కి చేరుకుంది. ఆటో, మెటల్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ప్రైవేట్ బ్యాంక్ ఇండెక్స్‌లు ఒక్కొక్కటి 1 శాతానికి పైగా పెరిగాయి. మరోవైపు, మీడియా ఇండెక్స్ 1 శాతం తగ్గింది. నిఫ్టీలో అత్యధికంగా లాభపడిన వాటిలో శ్రీరామ్ ఫైనాన్స్, బజాజ్ ఫైనాన్స్, జెఎస్‌డబ్ల్యు స్టీల్, యాక్సిస్ బ్యాంక్, మారుతి సుజుకి ఉన్నాయి. అయితే హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, భారత్ ఎలక్ట్రానిక్స్, టాటా స్టీల్, భారతి ఎయిర్‌టెల్, సన్ ఫార్మా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. ఇవాళ బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లో 110 కంటే ఎక్కువ స్టాక్‌లు వాటి 52 వారాల గరిష్ట స్థాయిలను తాకాయి. వీటిలో గోద్రేజ్ ఇండస్ట్రీస్, ముత్తూట్ ఫైనాన్స్, బజాజ్ హోల్డింగ్స్, మణప్పురం ఫైనాన్స్, SBI కార్డ్స్, మహారాష్ట్ర స్కూటర్స్, MCX ఇండియా, AU% స్మాల్ ఫైనాన్స్, HDFC AMC, HDFC బ్యాంక్, ఫోర్టిస్ హెల్త్‌కేర్, SRF, APL అపోలో, వెల్స్పన్ కార్ప్, అబాట్ ఇండియా, అనుపమ్ రసాయన్, భారత్ ఎలక్ట్రానిక్స్, ఆస్ట్రాజెనెకా ఫార్మా, సోలార్ ఇండస్ట్రీస్, లాయిడ్స్ మెటల్స్, మొదలైన స్టాక్స్ ఉన్నాయి.

### న్యూరో సర్జరీకి ముందు బాలికకు

## అన్ని టెస్టులు చేసిన డాక్టర్లు..

**విశాఖలో మళ్లీ కోవిడ్ కలకలం రేపుతోంది. ఈ సీజన్‌లో ఇప్పటివరకు మూడు పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. వాటిలో ఒకే కుటుంబానికి ఇద్దరికి వైరస్ సోకింది. 14 ఏళ్ల బాలికకు కూడా పాజిటివ్ నిర్ధారణ అయింది. వైద్యులు వెల్లడించిన సమాచారం ప్రకారం.. ఈ కేసులు ఓమిక్రాన్ వేరియంట్‌కు చెందినవిగా తేలాయి. జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని వైద్యులు సూచిస్తున్నారు.**



మళ్లీ కోవిడ్ చాప కింద నీరులా విస్తరిస్తోంది. క్రమంగా కేసుల సంఖ్య పెరుగుతొంది.. ఇప్పటికే కొన్ని రాష్ట్రాలకు కోవిడ్ విస్తరించింది. దీంతో అప్రమత్తం కావలసిన సమయం ఆసన్నమైంది. కేంద్రం ఇప్పటికే కొన్ని రాష్ట్రాలకు అలర్ట్స్ జారీ చేసింది. అయితే.. మన ఏపీలోనూ కోవిడ్ భయపెడుతోంది. విశాఖలో ఇప్పటివరకు మూడు పాజిటివ్ కేసులు నమోదయ్యాయి. ఒకే కుటుంబంలో ఇద్దరికి వైరస్ సోకింది.. కేజీహెచ్ లో చికిత్స పొందుతున్న మరో బాలికకు పాజిటివ్ నిర్ధారణ అయింది. అయితే.. ఈసారి వచ్చే కోవిడ్ వైరస్.. ఓమిక్రాన్ వేరియంట్‌గా నిర్ధారించారు వైద్యులు. విశాఖలో ఈ సీజన్‌లో నమోదు అయిన తొలి రెండు కేసుల శాంపిల్స్‌ను వైరస్ నిర్ధారణ కోసం పూణే ల్యాబ్ కు పంపించారు అధికారులు. అయితే ఆ వైరస్ ఓమిక్రాన్ వేరియంట్ నిర్ధారణ అయిందని కేజీహెచ్ సూపరింటెండెంట్ టీవీ9తో చెప్పారు. కోవిడ్ అనగానే చాలా మంది లైట్ తీసుకుంటున్నారు. ఇప్పటికే రెండు సార్లు చూశాం కదా.. అన్నట్టులే ఉన్నారు. కానీ దేశ వ్యాప్తంగా నమోదు అవుతున్న కేసులు మాత్రం మళ్లీ ఏదో ముప్పు పొంచి ఉందా అన్న సంకేతాలు లేకపోలేదు. 2025, జూన్ 5వ తేదీ నాటికి దేశంలో 5 వేల కేసులు నమోదు అయితే.. అందులో ఈనెల 4వ తేదీ ఒక్క రోజే భారీగా కేసులు నమోదయ్యాయి. ఇదిలా ఉంటే.. ఏపీలోని విశాఖలో నమోదవుతున్న కరోనా కేసులు కలకలం రేపుతున్నాయి.

**14 ఏళ్ల బాలికకు కోవిడ్ పాజిటివ్..!** విశాఖలో ఈ సీజన్లో ఇప్పటివరకు మూడు కోవిడ్ కేసులు నమోదు అయ్యాయి. వాటిలో తొలి రెండు కేసులు అంత ఆందోళన చెందే అంశం లేకపోయినప్పటికీ.. మూడో కేసులో 14 ఏళ్ల బాలిక బాధితురాలు. న్యూరో సంబంధ వ్యాధితో కేజీహెచ్‌లో చేరిన బాలికకు.. సర్జరీ చేసేందుకు సిద్ధమయ్యారు వైద్యులు. ఈ క్రమంలో అన్ని రకాల పరీక్షలు చేశారు. ఈ సమయంలోనే ఆ బాలికకు కోవిడ్ పాజిటివ్ నిర్ధారణ జరిగింది. దీంతో అంతా అవాక్కయ్యారు. హుటాహుటిన ఆ బాలికను ఐసోలేషన్ వార్డుకు తరలించి.. చికిత్స అందిస్తున్నారు. 'ప్రస్తుతం బాలిక ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉంది.. కోవిడ్ తెలియనప్పటికీ లక్షణాలు అయితే ఆమెలో లేవు.. బ్రెయిన్ ట్యూమర్‌తో ఆమె బాధ పడుతోంది. సర్జరీ చేసే ముందు ఆమెకు వైద్య పరీక్షలు చేసేసరికి ఆర్టిపిసిఆర్‌లో పాజిటివ్ తేలింది. ప్రత్యేక వార్డులో వైద్యుల పర్యవేక్షణలో బాలిక ఉంది' అని టీవీ 9 తో అన్నారు కేజీహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ శివానంద.

**ఓమిక్రాన్ వైరస్.. ఆ జాగ్రత్తలు..** ఈసారి ప్రబలుతున్న వైరస్.. ఒమిక్రాన్ వేరియంట్‌గా నిర్ధారించారు డాక్టర్లు. విశాఖలో నమోదైన మూడు కేసుల్లో రెండు ఇదే వైరస్‌గా పూణే ల్యాబ్ నిర్ధారించింది. విశాఖలో 14 ఏళ్ల బాలికకు కోవిడ్ ఎటాక్ కావటం.. ఇప్పటికే మూడు కేసులు నమోదవడం కలకలం రేపుతోంది. 'ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఓమిక్రాన్ వేరియంట్ అంత తీవ్రతరం కాదు. అప్రమత్తంగా ఉండాలి.. స్వీయ నియంత్రణ పాటించాలి.. జలుబు, దగ్గు, జ్వరం వస్తే నిర్లక్ష్యం చేయొద్దు. నాలుగు రోజులు కంటే ఎక్కువ రోజులు జ్వరం ఉంటే కచ్చితంగా వైద్యులను సంప్రదించాలి. కరోనా అనుమానం ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలి.. దీర్ఘకాల వ్యాధులు ఉన్నవారు, వయసు మీరిన వారు కచ్చితంగా అప్రమత్తంగా ఉండాలి.. ప్రస్తుతం విశాఖలో నమోదైన మూడు కోవిడ్ కేసుల బాధితుల్లో ఇద్దరూ ఇప్పటికే కోలుకున్నారు. బాలిక కూడా ఆమెకు ఉన్న అనారోగ్యం తప్ప.. కోవిడ్ తో ఎటువంటి ఇబ్బంది లేదు..' అని టీవీ9 తో అన్నారు కేజీహెచ్ సూపరింటిండెంట్ డాక్టర్ శివానంద.

## వచ్చిందడోయ్ వాన కబురు..

**తెలుగు రాష్ట్రాల్లోని ఈ ప్రాంతాల్లో వర్షాలు**

**తెలుగు రాష్ట్రాల్లో రాగల మూడు రోజుల వరకు వాతావరణ పరిస్థితులు ఎలా ఉంటాయన్నది అనే అంశంపై వాతావరణ శాఖ క్లారిటీ ఇచ్చింది. పశ్చిమ గాలుల ద్రోణుల ప్రభావం, ఉపరితల చక్రవాత ప్రభావంతో ఉభయ రాష్ట్రాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.**



83ళీ% తూర్పు రేఖాంశం, 20ళీ ఉత్తర అక్షాంశం వద్ద సగటు సముద్ర మట్టానికి 5.8 కి.మీ ఎత్తులో ఉన్న ద్రోణి కారణంగా వాతావరణంలో మార్పులు ఏర్పడుతున్నాయి. దక్షిణ మధ్య మహారాష్ట్ర నుంచి కోస్తా ఆంధ్రప్రదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 1.5 కి.మీ ఎత్తులో ద్రోణి కొనసాగుతోంది. దక్షిణ ఛత్తీస్‌గఢ్ నుంచి ఈశాన్య బంగ్లాదేశ్ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో బలహీనపడిన ద్రోణి ఉంది. మరోవైపు వీస్తున్న పశ్చిమ, వాయువ్య దిశల గాలుల కారణంగా రాష్ట్రంలో వర్షాలకు అనుకూల పరిస్థితులు కనిపిస్తున్నాయి.

**ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్ & యానాం: శుక్రవారం :** తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం. వేడి మరియు తేమతో కూడిన వాతావరణం ఉండే చాన్స్ ఉంది

**శనివారం, ఆదివారం:** తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు, మెరుపులు, బలమైన గాలులు ఉంటాయన్నది అంచనా

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్: శుక్రవారం :** తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు లేదా జల్లులు కురిసే చాన్స్ ఉంది. వేగంగా ఈదురుగాలులు, అసౌకర్యంగా వేడి వాతావరణం ఉంటుందని చెబుతున్నారు

**ˇనివారం, ఆదివారం:** వర్షాలు కురిసే అవకాశం ఉందన్నది వెదర్ రిపోర్ట్

తెలంగాణ విషయానికి వస్తే శుక్రవారం, శనివారం కొన్ని జిల్లాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులు వీచే చాన్స్ ఉందన్నారు. ఆదివారం తేలికపాటి వర్షాలు, ఉరుములతో కూడిన జల్లులు ఉండే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెబుతున్నారు.

ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెల్పిన

## తెదేపా మండల మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్

**దేవనకొండ జూన్ 06 సూర్య న్యూస్:** ముస్లిం సోదర సోదరీమణులకు తెదేపా మండల మండల కన్వీనర్ విజయ భాస్కర్ గౌడ్ బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియచేశారు.



అనంతరం వారు మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ అని ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహిం చుకుంటారని ఈ సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని విజయ భాస్కర్ గౌడ్ఆ కాంక్షించారు. జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుందన్నారు. ఈ సంద ర్భంగా అల్లాహ్ ఆశీస్సులు మండల ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆకాక్షించారు.

## టీబీ -క్షయ వ్యాధిపై అవగాహన సదస్సు

**హొళగుంద జూన్ 06 సూర్య న్యూస్:** టీబి ముక్త్ భారత్ దిశగా కేంద్ర వైద్య ఆరోగ్య శాఖ అడుగులు వేస్తుందంటూ, ఇందులో భాగంగానే మండలంలోని సుళువాయి గ్రామంలో







టీబి(క్షయ) నిర్మూలన కార్యక్రమంపై ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్. న్యూటన్ నేతృత్వంలో సిహెచ్ఓ చంద్రశేఖర్ ,వైద్యశాఖ సిబ్బంది అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన క్షయవ్యాధి పట్ల అవగాహన కల్పించారు. క్షయ అనేది అంటువ్యాధి అని, దగ్గినప్పుడు తుమ్మినప్పుడు ఒకరి నుండి ఒకరికి వ్యాప్తి చెందే అవకాశాలున్నాయని, రెండు వారాలు నిరంతరం దగ్గు రావడం , బరువు తగ్గటం జ్వరాలు రక్తము పడుట వంటి లక్షణాలు కనబడితే స్థానిక డాక్టర్ను సంప్రదించాలని సూచించారు. ఆరు నెలలు టీబి మందులు వాడితే క్షయ వ్యాధిని పూర్తిగా నయం చేసుకోవచ్చునని వారు సూచించారు, టీబి రోగులు రెండు నెలలు ఒకసారి గళ్ళ పరీక్ష చేయించుకోవాలని మొండి టీబి కేసులు సుమారు 5 నుంచి 10 లక్షల ఖరీదు చేసే మందులు ప్రభుత్వం ఉచితంగా ప్రభుత్వ ఆసుపత్రిలో అందిస్తుందని ఈ అవకాశాన్ని క్షయ వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం లు మంగమ్మ, ఈరమ్మ, 104 సిబ్బంది, ఆశ వర్కర్లు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆర్.ఎంపీ.లు కేవలం...

## ప్రథమ చికిత్సకె పరిమితం

: ఆర్.డి.ఓ శ్రీనివాస్

**గుంతకల్లు జూన్ 06 సూర్య న్యూస్ :** గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఆర్.ఎం.పీలు మరియు పి.ఎం.పి లు కేవలం ప్రాథమిక చికిత్స మాత్రమే చేయాలని రెవెన్యూ




డివిజనల్ ఆఫీసర్ శ్రీనివాస్ పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోనీ ఆర్డిఓ కార్యాలయంలో ఆర్.ఎం.పి లు, పి.ఎం.పి లకు లింగ వివక్షతపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆర్డీవో శ్రీనివాస్ మాట్లాడుతూ లింగ వివక్షతను విడనాడాలని క్షేత్రస్థాయిలో ఆర్.ఎం.పీ లు పి.ఎం.పీ లు ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఎటువంటి పరిస్థితుల్లోనూ గర్భవతులను పరీక్షించరాదని, వారికి స్కానింగ్ సెంటర్లకు రెఫరల్ చేరాదని పేర్కొన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలును ఎటువంటి పరిస్థితుల్లో పరీక్షలు గాని, చికిత్స గాని నిర్వహించరాదని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ సురక్షితమైన నీరు తాగాలని, ప్రతి ఒక్కరూ కుటుంబ సభ్యులకు ఇన్సూరెన్స్ చిన్న మొత్తంలోనైనా కట్టుకోవాలని, ఏదైనా కుటుంబ పెద్ద కు అనివార్య కారణాలవల్ల ప్రమాదం జరిగినప్పుడు ఆ కుటుంబం లబ్ది పొందుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనా దారులు, డ్రైవర్లు తో సహా, ప్రయాణికులు తప్పక హెల్మెట్ ధరించాలని, అది తమ బాధ్యత అని ప్రజలకు తెలియజేయాలని పేర్కొన్నారు. జిల్లా ఇమ్యునైజేషన్ ఆఫీసర్ డాక్టర్ యుగంధర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ గణాంకాలు తెలుపుతూ మన అనంతపురం జిల్లా రాష్ట్రంలో అట్టడుగు స్థానంలో ఉన్నట్లు ప్రతి ఒక్కరూ వెయ్యి మంది మగ పిల్లలకు 890 మంది ఆడపిల్లలు మాత్రమే అనంతపురంలో నమోదు కాబడుతున్నదని, రాష్ట్రస్థాయిలో వెయ్యి మంది మగ పిల్లలకు 930 మంది ఆడపిల్లలు ఉండాలని అందుకు ప్రతి ఒక్కరు కూడా క్షేత్రస్థాయిలో ఆడపిల్లలు లింగ నిర్ధారణ వ్యతిరేకించాలని ఆదేశించారు. అలాగే ఆర్.ఎం.పి ,పి.ఎం.పీ లు గర్భవతుల కు ఏట్టి పరిస్థితిలో లింగ నిర్ధారణ కొరకు గానీ, ఆమె ఆరోగ్య కోసం గాని ఎటువంటి పరీక్షలు మరియు స్కానింగ్ సెంటర్ కానీ రిఫర్ చేయరాదని తెలిపారు. భేటీ బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా ఆడపిల్లను పుట్టనిద్దాం,ఎదగనిద్దాం ,చదువుకోనిద్దాం మరియు వారిని సమాజంలో ఉన్నత స్థానంలో ఉండే విధంగా చేయాలని తెలియజేశారు. ఆర్.ఎం.పి ,పి.ఎం.పి లు వారు చేయవలసినవి చేయకూడనివి సవివరంగా తెలియజేసి వీటిని అతిక్రమించినచో చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు. మీరు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని సూది మందులు లేదా సెలైన్లు ఎక్కించరాదని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ భూషణం, పిపి యూనిట్ డాక్టర్లు అరుణ, హరిత, అర్బన్ హెల్త్ సెంటర్ డాక్టర్లు స్వాతి, సజీవ, రఘునందన్ మరియు డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ వేణుగోపాల్, సూపర్వైజర్ పద్మలత పాల్గొన్నారు.

జిల్లాలోని ముస్లిం సోదర, సోదరీమణులకు

## బక్రీద్ పర్వదిన శుభాకాంక్షలు

- వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్



**ఆలూరు (రూరల్) జూన్ 06 సూర్య న్యూస్:** బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకుని కర్నూలు జిల్లాలోని ముస్లిం సోదరీ,సోదరీమణులకు వైకాపా జిల్లా మహిళా అధ్యక్షురాలు శశికళ కృష్ణమోహన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె సూర్య న్యూస్ ప్రతినిధి తో ఫోన్ లైన్ లో మాట్లాడుతూ ముస్లింలకు ఎంతో పవిత్రమైన పండుగ బక్రీద్ పండుగ అని,ఇది శాంతి, వినయం, విధేయత,సోదర భావాన్ని చూపే పవిత్ర పండుగ అని, త్యాగానికి ప్రతీక అని అన్నారు. ముస్లిం సోదరులు ఉదయం నుంచే ఈద్గాకు చేరుకుని పండుగ ప్రార్థన ను నియమం,నిబంధనలను, శాంతి , త్యాగం సందేశం ను మత గురువులు సభ్య సమాజానికి సందేశాన్ని ఇస్తారని పేర్కొన్నారు.

# మామను వెన్నుపోటు పొడిచింది ఎవరు

ముఖ్యమంత్రి ప్రజలను మోసం చేస్తున్నారు

అధికారం కోసం మామను మాయం చేసిన ఘనుడు ..వైసీపీ మండల కన్వీనర్ దేగులపాడు మారయ్య

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 06 సూర్య న్యూస్ :** దేశ రాజకీయ చరిత్రలో అధికార ఆత్రుతతో మామను వెన్నుపోటు పొడిచింది ఎవరు అని వైఎస్ఆర్సిపి కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా సీనియర్ నాయకుడు చిప్పగిరి మండలం వైసీపీ కన్వీనర్ దేగులపాడు జూటూరు మారయ్య ప్రశ్నించారు. శుక్రవారం చిప్పగిరిలో విలేకరుల సమావేశంలో మారయ్య మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ప్రజలను మోసపూరిత వాగ్దానాలు చేసి అమలు చేయకుండా మోసం చేస్తున్నాడని ఆరోపించారు. ఇక చంద్రబాబు నాయుడు ప్రజలు నమ్మేస్థితిలో లేరన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ని వెన్నుపోటు అని టిడిపి నాయకులు సంభోదించడం సమంజసం కాదన్నారు. అధికార ఆత్రుతతో స్వయాన సొంత మామ స్వర్గీయ ఎన్టీ రామారావును వెన్నుపోటు పొడిచి న్యాయం చేసిన ఘనుడు ఎవరు అని అడిగితే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు




అనే ప్రతి ఒక్కరు చెబుతారు అన్నారు. అధికారం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇలాంటి నిర్ణయాలైన తీసుకుంటాడన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నవరత్నాలు హామీలు ఇచ్చి వరసగా హామీలను నెరవేర్చి ప్రజల బ్యాంకు ఖాతాలకు జమ చేసిన ఘనత జగన్మోహన్ రెడ్డికి దక్కిందన్నారు. రాష్ట్రంలోనే గ్రేటర్ ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి అప్పట్లో పేరు ప్రతిష్టలు పొందాడన్నారు. ఇలాంటి వ్యక్తిపై వెన్నుపోటు దారుడు అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొనడం విడ్డురంగా ఉందన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తిరిగి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కావడం ఖాయం ప్రజలు ప్రశాంతంగా సుఖ సంతోషాలతో ఉండటం ఖాయం అని జోశ్యం చెప్పారు. ఆలూరు నియోజకవర్గం అభివృద్ధికి ఎమ్మెల్యే విరుపాక్షి అహర్నిశలు కృషి చేస్తున్నాడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దేగులపాడు జూటూరు లాల్ స్వామి, మాజీ నీటి సంఘం అధ్యక్షులు జూటూరు లింగన్న, తోపాటు తదితర నాయకులు పాల్గొన్నారు.

జేఎన్టీయూఏ ద్వారా...

## పీహెచ్డీ డిగ్రీ పొందిన జావిద్ భాష

**పాణ్యం జూన్ 06 సూర్య న్యూస్:** శాంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన ఎలెక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగానికి చెందిన షేక్ జావిద్ భాష



గ్రాఫీన్ ఆధారిత బహుమూల్య లాజిక్ సర్క్యూట్ల మరియు సిలికాన్ వియాస్ మీద ప్రధర్శన విశ్లేషణ అనే పరిశోధన అంశంపై చేసిన ప్రాముఖ్యమైన అధ్యయనానికి గాను జేఎన్టీయూఏ నుండి పీహెచ్డీ డిగ్రీను పొందడం కళాశాల తరపున గర్వకారణం అని,ఈ పరిశోధనకు మార్గదర్శిగా విద్యానికేతన్ ఇంజనీరింగ్ కళాశాల,తిరుపతి కు చెందిన ప్రొఫెసర్ మరియు అకడమిక్ డీన్ డా.వి.వెంకటరమణ సలహాలు,సూచనలు అందించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎమ్.వి. సుబ్రమణ్యం మాట్లాడుతూ,షేక్ జావిద్ భాష పరిశోధనలో చూపిన నిబద్ధత, పరిశ్రమల అవసరాలను ప్రతిబింబించే అంశాల ఎంపిక, మరియు శాస్త్రీయ దృక్పథంతో చేసిన కృషి అభినందనీయం అని కొనియాడారు. ఈ విజయం తదుపరి పరిశోధకులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తపరిచారు. కళాశాల తరపున ఆయనకు అధ్యాపకులు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.

ఘనంగా సద్దల చంద్రశేఖర్ రెడ్డి

## జన్మదిన వేడుకలు

**పాణ్యం జూన్ 06 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని గగటూరు గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షుడు & వైసిపి సీనియర్ నాయకులు సద్దల చంద్రశేఖర్



రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఈరోజు నంద్యాల పట్టణంలోని %ూ=దీఙ% కాలనీ లో గల పరివర్తన లైఫ్ సెంటర్ నందు చంద్రశేఖర్ రెడ్డి అభిమాని యర్రం చంద్రశేఖర్ రెడ్డి, దస్తగిరి, అశోక్, నూర్, జావిద్, మధు,మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు సొసైటీ సభ్యులు మాట్లాడుతూ సద్దల చంద్రశేఖర్ రెడ్డి లాంటి నాయకుడు మన జిల్లాలో సొసైటీలో కుల,మత రాజకీయ పార్టీలకు అతీతంగా పలు సేవా కార్యక్రమాలు చేయడం ఉండటం మనం చేసుకున్న అదృష్టం అంటూ ప్రశంసలు కురిపించారు అనంతరం అభిమానులు మాట్లాడుతూ ఎవరైనా తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ సద్దల కుటుంబం సాయం అని తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం ఆ కుటుంబానికి చెల్లిందని అటువంటి వారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం అనేది బాధ్యతగా తీసుకున్నామని సద్దల చంద్రశేఖర్ రెడ్డి పుట్టినరోజు అంటే మా ఇంటిలో పండగల చేస్తామని ఆయన అనడం విశేషం ఏది ఏమైనా చంద్రశేఖర్ రెడ్డి లాంటి నాయకుడు ఈ నంద్యాల జిల్లాలో ఉండడం అదృష్టంగా భావించాలని హెల్పింగ్ హ్యాండ్స్ సభ్యులు %ఙ% అభిమానులు ప్రశంసలకు కురిపించారు సేవలను గుర్తించి స్వచ్ఛందంగా ఈ కార్యక్రమాన్ని నిరుపేదలకు కడుపునిండా భోజనం పెట్టాలని ఉద్దేశంతోనే సొసైటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి అభిమానులు కలిసి ఈ నిర్ణయం తీసుకున్నట్లు యర్రం చంద్రశేఖర్ రెడ్డి, దస్తగిరి, అశోక్, భాష, నూర్, జావిద్, మధు, మస్తాన్ రెడ్డి తెలిపారు.

వికసిత్ కృషి సంకల్ప అభియాన్ పై

## రైతులకు అవగాహన

**పాణ్యం జూన్ 06 సూర్య న్యూస్:** మండల పరిధిలోని నెరవాడ,బలుపునూరు కౌలూరు గ్రామాల నందు శుక్రవారం వికసిత్ కృషి సంకల్ప అభియాన్ గురించి మండల వ్యవసాయ





అధికారి జయప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. కృషి విజ్ఞాన శాస్త్రవేత్త లక్ష్మీ ప్రియ మాట్లాడుతూ విత్తన శుద్ధి,భూసార పరీక్ష ఫలితాల ఆధారంగా ఎరువులు యాజమాన్యం గురించి రైతులకు తెలిపారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన, ప్రకృతి వ్యవసాయం గురించి ఆమె వివరించారు. డాక్టర్ సుగన్య మాట్లాడుతూ చిరుధాన్యాల సాగు,వాటి చీడ పీడలు వాటి ప్రాముఖ్యత గురించి వాటి విధానంపై అవగాహన కలిగించారు. మహానంది ఫారం లైవ్ స్టాక్ రీసెర్చ్ ధర్మారావ్ మాట్లాడుతూ పాడి పరిశ్రమ కోళ్ల పెంపకం గురించి రైతులకు తెలియచేశారు. అలాగే పశు వైద్య అధికారి పుల్లయ్య మాట్లాడుతూ పశుగ్రాసం మరియు సమీకృత దాన వేయడం ద్వారా పాల ఉత్పతి పెరిగి అధిక లాభం చేకూరుతుంది అని రైతులకు చెప్పారు మరియు గాలికుంట ట వ్యాధి,గొంతు వాపు వ్యాధులకి టీకాలు వేయించుకోమని రైతులకు చెప్పారు. రైతులందరికీ శాస్త్రవేత్తలు,అధికారులు తక్కువ పెట్టుబడి తో అధిక లాభాల సూచనలు సలహాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జయప్రకాష్ రెడ్డి గ్రామ వ్యవసాయ సహాయకులు ప్రకృతి వ్యవసాయం సిబ్బంది, రైతులు,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

**పాణ్యం జూన్ 06 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని గ్రంథాలయంలో నిర్వహించిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరం 2025 జూన్ 6 శుక్రవారం ముగిసింది. ఈ సందర్భంగా



లైబ్రేరియన్ భాగ్యలక్ష్మి మాట్లాడుతూ ఈ శిక్షణ శిబిరం ద్వారా శిక్షణ పొందిన విద్యార్థులు తమ యొక్క నైపుణ్యాలను ప్రదర్శించారని. ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగించుకుని ఎంతో కొంత నేర్చుకొని తమ తల్లిదండ్రుల యొక్క కలలు నెరవేర్చాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న పశు వైద్యాధికారి కమలాకర్ మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయంలో పఠనం అలవాటు చేసుకోవడం వల్ల చదవడం,రాయటం చక్కగా నేర్చుకోవచ్చు అని అన్నారు. శిక్షణ పొందిన విద్యార్థులకు పశు వైద్యాధికారి చేతుల మీదుగా సర్టిఫికెట్, బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఆంగ్ల ఉపాధ్యాయుడు నాగేశ్వరరావు,బీడీసీ ఉద్యోగులు,పాఠకులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతిరూపం బక్రీద్

**ఆలూరు (రూరల్) జూన్ 06 సూర్య న్యూస్:** బక్రీద్ లేదా ఈద్ అల్-అధా ముస్లింలు జరుపుకునే ఒక ప్రధాన పండుగ. ఇది త్యాగం మరియు విధేయతను గుర్తుచేసే పండుగగా పరిగణించబడుతుంది. ప్రవక్త ఇబ్రహీం (అబ్రహాం) దేవుని ఆజ్ఞకు విధేయత చూపి తన కుమారుడు ఇస్మాయిల్ను బలి ఇవ్వడానికి సిద్ధపడిన సందర్భాన్ని ఈ పండుగ స్మరించుకుంటుంది. అయితే, చివరి క్షణంలో దేవుడు ఇబ్రహీంకు బదులు ఒక గొర్రెపిల్లను అదృశ్య శక్తితో బలి ఇచ్చేలా చేస్తాడు.

**బక్రీద్ పండుగ ప్రాముఖ్యత:-** ఈ పండుగ ప్రవక్త ఇబ్రహీం చూపిన త్యాగం మరియు దేవుని ఆజ్ఞకు విధేయతను గుర్తుచేస్తుందని ముస్లింల ప్రగాఢ విశ్వాసం, నమ్మకం. బక్రీద్ పండుగ ముస్లింల హజ్ తీర్థయాత్ర ముగింపును సూచిస్తుంది. ఖుర్బానీతో ప్రతి ముస్లిం అల్లాహ్ కు తమ వంతుగా ఇచ్చే త్యాగమే ఖుర్బానీ. ఈ పండుగ రోజు ముస్లింలు పశువులను బలి ఇచ్చి వాటి మాంసాన్ని పేదలకు పంపిణీ చేస్తారు. సమాజంలో అందరూ సమానులే అన్న సందేశాను ఇస్తుంది. ఈ పండుగ సమాజంలో త్యాగం మరియు సహాయం చేయాలనే సందేశాన్ని కూడా ఇస్తుంది.



ముస్లింలు బక్రీద్ రోజున ప్రార్థనలు చేస్తారు. ఈ పండుగ ముస్లింల మధ్య సంతోషం మరియు సోదర భావం పంచుకోవడానికి ఒక మంచి సమయం. ముస్లింలు బక్రీద్ రోజున ప్రత్యేక ప్రార్థనలు చేస్తారు. వారు ఖుర్బానీ (గొర్రె బలి) చేస్తారు. పశువుల మాంసాన్ని పేదలకు మరియు బంధువులకు పంపిణీ చేస్తారు. చిన్న పెద్ద అందరూ ఆత్మీయ



ఆలింగనంచేసుకుంటారు. బక్రీద్ ముస్లింల జీవితంలో ఒక ముఖ్యమైన మరియు పవిత్రమైన పండుగ ఇది త్యాగం, విధేయత, సంతోషం మరియు సోదరభావం వంటి విలువలను గుర్తుచేస్తుంది.

# వధూవరులను ఆశీర్వదించిన ఇన్చార్జి ఈశ్వర్

**పామిడి జూన్ 06 సూర్య న్యూస్ :** మండల పరిధిలో రామగిరి గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ నరేష్ తమ్ముడు వివాహానికి రావాలని కుటుంబ సభ్యులు తెలియజేశారు.



అందులో శుక్రవారం రామగిరి గ్రామంలో గుంతకల్ నియోజకవర్గం శాసనసభ్యుడు జయరాం కుమారుడు పామిడి మండలం ఇంచార్జ్ ఈశ్వర్ వధూవరులను ఆశీర్వదించారు నరేష్ కుటుంబ సభ్యులు వచ్చిన దానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం ఈశ్వర్ మాట్లాడుతూ మనకెందుకు ధన్యవాదాలు ఇక్కడికి రావడం మన బాధ్యత మనమందరం కుటుంబ సభ్యులు గనుక ఎన్నికల సమయంలోను కాదు ఎప్పుడు మీ అండగా ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ గౌస్ పీరా, కత్రిమల ప్రభాకర్ చౌదరి, జింకలసంజీవ, వడ్డే ఆనంద్,కాంత,మహానంది తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్య శాశ్వత పరిష్కారం

**జిల్లా పరిషత్తు గ్రాంటుతో బోరు ఏర్పాటు**

**టిడిపి సీనియర్ నాయకుడు శివలింగ వెల్లడి**

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 06 సూర్య న్యూస్ :** ఏళ్ల సంవత్సరాల నుండి కూరుకుపోయిన త్రాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని దీంతో త్రాగునీటి



సమస్య తీరుతుందని ఆ గ్రామ టిడిపి సీనియర్ నాయకుడు మాజీ ఎంపీటీసీ శివలింగ పేర్కొన్నారు. శుక్రవారం నంచర్ల గ్రామంలో ఎంపీటీసీ శివలింగ పంచాయతీ కార్యదర్శి సురేంద్ర ఆధ్వర్యంలో బోర్ వెల్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులు మాట్లాడుతూ త్రాగునీటి సమస్య గ్రామంలో ఎక్కువగా ఉండటంతో గ్రామస్తుల విన్నపం మేరకు గ్రామ ఎంపీటీసీ శివలింగ వినతితో కలెక్టర్కు ఎంపీడీవో దరఖాస్తును పంపగా, జిల్లా పరిషత్ గ్రాంట్ కింద 3 లక్షల రూపాయలను కలెక్టర్ బోర్ వేయడం కోసం మంజూరు చేశాడన్నారు. దీంతో అందరితో కలిసి బోరు వేయించినట్లు కార్యదర్శి విలేకరులకు తెలియజేశారు. దీంతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా పరిష్కారం దొరుకుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సంజీవ రాయుడు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

### ఐ డ్రీం నాగరాజు ను కలిసిన

# సోషల్ మీడియా కన్వీనర్ ఉమేష్

**పామిడి జూన్05 సూర్య న్యూస్ :** ప్రభుత్వ ఆసుపత్రి నందు ఐ డ్రీమ్ నాగరాజు రావడంతో అక్కడే ఉన్నటువంటి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా ఉమేష్ శు



క్రవారం నాగరాజు తో కలిశారు. అనంతరం ఐ డ్రీమ్ నాగరాజు మాట్లాడుతూ మన నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యుడు వై వెంకట్రామిరెడ్డి మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు ఎలా ఉన్నారని తెలుసుకున్నారు. ఉమేష్ మాట్లాడుతూ అధికారంలో ఉన్న ప్రతిపక్షంలో ఉన్న మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి యు పామిడి మండలం కత్తిరిమల గ్రామానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుడు చెన్నకేశవరెడ్డి అడుగుజాడల్లో నడుచుకుంటూ పార్టీ కోసం పని చేస్తాను తెలియజేశారు.

# కాలువలోకి దూసుకెళ్లిన ప్రైవేటు బస్సు

**ప్రయాణీకులకు స్వల్ప గాయాలు**




**జగ్గయ్యపేట జూన్06 సూర్య న్యూస్ :** హైదరాబాదు విజయవాడ జాతీయ రహదారిపై పెనుగంచిప్రోలు సమీపంలో శుక్రవారం ఉదయం అదుపు తప్పిన ఓ ప్రైవేటు బస్సు రహదారి పక్కన ఉన్న సైడ్ కాలువలోకి దూసుకు వెళ్ళింది. 40 మంది ప్రయాణికులతో హైదరాబాదు నుండి విజయవాడ వెళ్తున్న బస్సు రహదారి పక్కనే ఉన్న కాలువలకి దూసుకు వెళ్లడంతో ప్రమాదం జరిగింది. కాలువ లోతు తక్కువ ఉండడం, ఎటువంటి నీటి ప్రవాహం లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ఈ ప్రమాదంలో కొందరు ప్రయాణికులకు స్వల్ప గాయాలు కాగా చికిత్స కోసం వారిని దగ్గరలో ఉన్న నందిగామ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రమాదానికి గల కారణాల పై దర్యాప్తు చేస్తున్నారు.

### ప్రజా సమస్యల పరిష్కారం కోసమే...

# కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- ఆలూరు టిడిపి ఇన్చార్జి బి.వీరభద్ర గౌడ్**

**ఆలూరు (రూరల్) జూన్ 06 సూర్య న్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ఆలూరు నియోజకవర్గంలో కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో ఆలూరు టిడిపి కార్యాలయంలో ప్రజా




సమస్యల పరిష్కార వేదిక గ్రీవెన్స్ ఏర్పాటు చేసినట్లు ఆలూరు టిడిపి ఇంచార్జ్ వీరభద్ర గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 6 మండలాలలో ప్రజలకు నెలకొన్న సమస్యలను తెలుసు కొని వాటిని వెంటనే పరిష్కరించటం కోసమే గ్రీవెన్స్ కార్యక్రమ లక్ష్యం అని అన్నారు. అనంతరం పలు మండలాల గ్రామాల నుండి వచ్చిన ఫిర్యాదులను వారు అందుకున్నారు. వాటిని సత్వరమే పరిష్కరించే దిశగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పలు మండలాల కన్వీనర్లు, కూటమి గాయకులు కార్యకర్తలు వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వసనీయతకు పట్టాభిషేకం-డిసిఎంఎస్ చైర్మన్ గా జయప్రకాష్

**ప్రమాణస్వీకారం మహోత్సవానికి హర్షం వ్యక్తం చేస్తు బలిజ సామాజిక వర్గ నేతలు, తెలుగు తమ్ముళ్లు**

**రైల్వేకోడూరు జూన్ 06 సూర్య న్యూస్:** పట్టణ లో సీనియర్ నేతలలో సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి అప్పటికే తన తల్లి రామలక్ష్మ ఎంపీటీసీగా సర్పంచ్ గా గ్రామానికి స్వచ్ఛందంగా సేవలందించడం ప్రజలకు మేలు చేయవచ్చునని సంకల్పంతో చంద్రబాబు రెండు కళ్ళ సిద్ధాంతానికి ఆకర్షితులై బాల్య దశ నుండి చంద్రబాబు తెలుగుదేశం పార్టీకి వీర విధేయుడుగా ఉంటూ విశ్వసనీయతతో తదుపరి చాలామంది రాజకీయ నేతలు పార్టీలు మారినప్పటికీ ఏక రీతిగా తెలుగుదేశం పార్టీకి వేరే విధేయుడుగా విశ్వసనీయతతో తండ్రి వద్దనుండి విద్యాబుద్ధులను చురుకుగా వ్యవహరించే ఎర్రగుంట్ల జయప్రకాశ్ నారాయణ తన తండ్రి తల్లి రాజకీయ ప్రోత్సాహంతో సామాన్య కార్యకర్తగా రాజకీయ ప్రస్థానం ప్రారంభించి తెలుగుదేశం పార్టీ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటూ పలు సేవా కార్యక్రమాలు చేస్తూ అంచలంచెలుగా ఎదుగుతూ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ శ్రేణులు నేతల్లో ఒకరిగా గుర్తింపు పొంది తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు నా లోకేష్ తో సత్ సంబంధాలు కలిగి యువగరంలో అణువణువునా తనదైన శైలిలో తెలుగుదేశం



పార్టీ అగ్ర నేతలు చంద్రబాబు నాయుడు నారా లోకేష్ వద్ద విధేయుడుగా విశ్వసనీయతతో పేరు ప్రఖ్యాతులు సంపాదించి రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీలో తలలో నాలుకల వ్యవహరించారు తదుపరి చంద్రబాబునాయుడు నారా లోకేష్ ఇచ్చిన మాట మేరకు పార్టీ గెలుపు పొందగానే బలిజ సామాజిక వర్గం నుండి ఎర్రగుంట్ల జయప్రకాష్ కి డీసీఎంఎస్ చైర్మన్ తెలుగుదేశం అధిష్టానం ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ కోసం చేసిన సేవలను గుర్తించి అవకాశం



కల్పిస్తూ డిసిఎంఎస్ చైర్మన్గా ఉత్తర్వులు జారీ చేశారు పార్టీ కోసం కష్టపడి పని చేసిన ఎర్రగుంట్ల జయప్రకాష్ జయప్రకాష్కి డీసీఎంఎస్ చైర్మన్గా బాధ్యతలు ఇవ్వడం పట్ల బలిజ సామాజిక వర్గంతో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు జేపీ యువసేన నాయకులు సంబరాలు చేసుకుంటూ హర్షంవ్యక్తం చేస్తున్నారు.

### మానవత్వం చాటుకున్న...

# ఎమ్మెల్యే తాతయ్య

**జగ్గయ్యపేట జూన్ 06 సూర్య న్యూస్ :** కృష్ణాజిల్లా మోపిదేవి-మచిలీపట్నం బైపాస్ రోడ్డులో శుక్రవారం మధ్యాహ్నం ఆటో, డీసీఎం ఢీకొన్న ఘటనలో ఆటో డ్రైవర్ గాయపడి రోడ్డుపై పడి పోయాడు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మోపిదేవి శ్రీ వల్లీ దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని దర్శించుకుని తిరుగు ప్రయాణమై జగ్గయ్యపేట వస్తూ ఉండగా,మార్గమధ్యలో యాక్సిడెంట్ జరిగి ఉండడాన్ని గమనించాడు. ఘటన స్థలానికి చేరుకొని ఆటో డ్రైవర్ ను దగ్గరుండి కారులో ఎక్కించి కొంత దూరం తీసుకురాగా మధ్యలో అంబులెన్స్ ఎదురవగా క్షతగాత్రుడిని అంబులెన్స్ లోకి ఎక్కించి ,బందర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించేవరకు దగ్గరున్నాడు. క్షతగాత్రుడి కుటుంబ సభ్యులు ఆపదలో ఆదుకున్న ఎమ్మెల్యే తాతయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

### చెత్త కుప్పలతో స్వాగతం వద్దు..

# పూల మొక్కలతో స్వాగతం ముద్దు

**పాటంశెట్టి సూర్యచంద్ర సామాజిక ఉద్యమకారుడు**

**జగ్గంపేట జూన్ 06సూర్య న్యూస్:** మన గ్రామ ముఖ ద్వారం వద్ద వచ్చే వారికి, వెళ్లే వారికి చెత్తకుప్పలతో స్వాగతం పలికే సంస్కృతి విడనాడదామని గ్రామ ముఖద్వారం వద్ద



పూల మొక్కలతో స్వాగతం పలుకుదామని పాటంశెట్టి సూర్యచంద్ర ప్రజలను కోరారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా చెత్త రహిత గ్రామాలు చేయుట ద్వారా స్వచ్ఛ గ్రామాలు సాధన కోసం అందరూ ఆరోగ్యంగా ఉండడం కోసం పరిసరాల పరిశుభ్రత మనందరి బాధ్యతగా రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భావించాలని పాటంశెట్టి సూర్యచంద్ర కోరారు. చెత్త సేకరణకు ప్రతి వీధిలోకి వచ్చే పంచాయతీ వాహనములలోకి తడి చెత్త, పొడి చెత్తలను ప్రజలు తమ ఇంటి వద్దనే వేరుచేసి ఇచ్చే విధంగా సహకరించాలని ప్రజలను కోరారు. చెత్తను ప్రతిరోజు కాల్చడం వల్ల దానిలో ఉన్న ప్లాస్టిక్ వస్తువుల నుండి వచ్చే విషవాయువుల వల్ల క్యాన్సర్ వచ్చే ప్రమాదాలు చాలా ఎక్కువ ఉన్నాయని సూర్యచంద్ర ప్రజలకు తెలియజేశారు.

# ప్రైవేటు విద్యాలయాలలో నియంత్రణ లేని ఫీజులు

**సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు**

**జగ్గయ్యపేట జూన్06 సూర్య న్యూస్:** నియోజకవర్గ పరిధిలో చాలా కార్పొరేట్,ప్రైవేటు పాఠశాలలు,కాలేజీలున్నాయి. విద్యా సంవత్సరం ప్రారంభం కావడంతో విద్యార్థులు ఎక్కడ



జాయిన్ అయితే బాగుంటుందని తల్లిదండ్రులు ఆలోచిస్తున్నారు. ఇదే అదునుగా కార్పోరేట్,ప్రైవేటు విద్యాలయాల యజమానులు అందినకాడికి అధిక ఫీజులు వసూలు చేయడానికి,విద్యార్థుల తల్లిదండ్రుల వద్ద నుండి యల్ కె జి నుండి పీజి వరకు వేల రూపాయల నుండి లక్షలలో వసూలు చేయడానికి సిద్ధపడుతున్నారు. ఫీజులను నియంత్రించే ప్రభుత్వం మాత్రం చోద్యం చూస్తోంది. ఇప్పటికైన రాష్ట్ర ప్రభుత్వం క్లాసుల వారీగా ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులను ప్రతి ప్రైవేటు విద్యాసంస్థలలో కనబడేలా బోర్డులను ఏర్పాటు చేయాలి. బుక్స్ మీద వ్యాపారం చేస్తూ అధిక వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. దీనితో పాటు ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు వారు కట్టిన ఫీజులకు రశీదులను అందించాలి. అధిక ఫీజులు వసూలు చేసే యాజమాన్యాల పై చర్యలు తీసుకోవాలి. అధిక ఫీజులు వసూలు నివారించడానికి టోల్ ఫ్రీ నెంబర్ ని ప్రతి ఒక్కరికి కనబడేలా చూడాలని సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసరావు ప్రభుత్వానికి పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నారు.

### యోగాంధ్రా కార్యక్రమాన్ని

# విజయవంతం చేయండి

**..తహశీల్దార్ పి.రమాదేవి**

**మహానంది జూన్ 06 సూర్య న్యూస్:** మహానంది దేవస్థానంలో జూన్ 7వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మహానంది తహశీల్దార్ పి. రమాదేవి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వారు ప్రతిష్టాత్మకంగా తీసుకొని



అమలు చేస్తున్న యోగాంధ్రా -2025 కార్యక్రమం మహానంది దేవస్థానం ప్రాంగణంలో శనివారం ఉదయం 6 గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా అనేది మన జీవితంలో ప్రతి రోజూ ఒక భాగంగా చేసుకుంటే, అందరూ ఆరోగ్యంగా జీవించడానికి దోహదపడుతుందని తెలిపారు. అందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి యోగా ప్రతి రోజు సాధన చేయాలని తెలిపారు. కావున మండలంలోని అధికారులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం గొప్పది

**మహానంది జూన్ 06 సూర్య న్యూస్:** అన్ని దానాల్లోకెల్లా అన్నదానం ఎంతో గొప్పదని తహశీల్దార్ ప్రసాద్ పేర్కొన్నారు. శుక్రవారం మహానంది మండల పరిధిలోని బోయలకుంట్ల-మహానంది రహదారి కాశిరెడ్డి నాయన ఆశ్రమంలోని వృద్ధ మహిళలకు భాను స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు లయన్ దనాల రవికాంత్ బాబు ఆధ్వర్యంలో, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం చీరలు పంపిణీ చేశారు. బక్రీద్ పండగ సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమానికి ఆర్థిక సహాయం చేసిన దాతలు





దేవరగుట్టు మాబు బాష, సత్యనారాయణ, ఆచారిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ చెన్నయ్య, దనాల అభినయ్, తదితరులు పాల్గొన్నారు.

### తెదేపా కార్యకర్త కుటుంబానికి...

# రూ.5 లక్షల బీమా చెక్కు అందజేసిన ఎమ్మెల్యే

**పాణ్యం జూన్ 06 సూర్య న్యూస్:** ప్రమాదంలో మరణించిన తెదేపా కార్యకర్త తోట రామాంజి కుటుంబానికి రూ. 5 లక్షల బీమా చెక్కును శుక్రవారం పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి అందజేశారు. పాణ్యం నియోజకవర్గం పాణ్యం మండల కేంద్రానికి



చెందిన తోట రామాంజి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఈ నేపథ్యంలో బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే చెక్కును అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి కార్యకర్తలకు సీఎం చంద్రబాబు,మంత్రి లోకేశ్ అండగా నిలుస్తున్నారని అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీకి లేని విధంగా తెదేపా కార్యకర్తల సంక్షేమ నిధి ఏర్పాటు చేశామన్నారు. ప్రాణాలు పణంగా పెట్టి పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు తెలుగుదేశం పార్టీ, నేతలు, నాయకులు అండగా ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జయరామిరెడ్డి,మాజీ జెడ్పిటిసి నారాయణమ్మ తెదేప నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పురోగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయండి

**తాళ్ళపూడి జూన్ 06 సూర్య న్యూస్ :** మండల పరిధిలో పురోగతిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు శుక్రవారం ఉదయం మండల కార్యాలయంలో గృహ నిర్మాణాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు లబ్ధిదారుల గృహాలకు ఒక్కో గృహ నిర్మాణం పూర్తికి యూనిట్ విలువ రూ. 1.80 లక్షలకు అదనంగా ఎస్సీ, బీసీల గృహ నిర్మాణానికి అధనంగా రూ. 50 వేలు, ఎస్టీల గృహ నిర్మాణానికి రూ. 75 వేలు, పివిటిజి(ఆదివాసి గిరిజనులకు) లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అదనంగా అందిస్తున్న నేపథ్యంలో ఈ విషయంపై గృహ నిర్మాణ లబ్ధిదారులకు అవగాహన కల్పించి త్వరగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని హౌసింగ్ అధికారులను ఆదేశించారు రూఫ్ స్థాయి, రూఫ్



కాస్ట్ స్థాయిలో ఉన్న ఇళ్ల నిర్మాణాలపై దృష్టి సారించి త్వరగా సంబంధిత ఇల్లు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు తాళ్లపూడి మండల పరిధిలో 218 మంది వివిధ దశలలో గృహ నిర్మాణదారులు ఉన్నారని, వీరికి డ్వాక్రా రుణాల ద్వారా 50,000 నుండి లక్ష రూపాయల వరకు విడుదల చేయడం జరుగుతుందని లబ్ధిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులు వివరించారు ఈ కార్యక్రమంలో తాళ్లపూడి మండల స్పెషల్ అధికారి వై. అమ్మాజీ ఎంపీడీవో టీబీవీ. రమణ ఏపీఎం, హౌసింగ్ ఏ.ఈ. శ్రీనివాస్, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, డ్వాక్రా యానిమేటర్స్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు .

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# తాగునీటి సమస్య లేకుండా కృషి చేస్తాం

**:సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు**

**వేంపల్లి జూన్ 06సూర్య న్యూస్:** పట్టణంలో తాగునీటి సమస్య పై ప్రత్యేక దృష్టి సారించినట్లు వేంపల్లి సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు తెలిపారు.గత కొంతకాలంగా పట్టణంలో తాగునీటి సమస్య తలెత్తుతోంది. సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు చొరవతో కొన్ని చోట్ల కొత్త బోర్లు వేశారు. బుధవారం పాపాగ్ని నదిలో పెద్ద పైపులైన్ పగిలిపోవడంతో రెండు రోజులుగా కొన్ని ప్రాంతాల్లో తాగునీటి సమస్య తలెత్తింది.ఈ విషయాన్ని స్థానికులు నాగేష్ , వార్డు మెంబర్ సునీల్ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన వెంటనే స్పందించి పుల్లయ్య తోట,శ్రీరాంనగర్, గండిరోడ్డు ప్రాంతాల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయించారు.దీంతో ఆ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేశారు. పట్టణంలో నీటి సమస్య ఎక్కడైనా ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ తెలిపారు.వెంటనే పగిలిన పైపు లైన్ కు మరమ్మతులు చేపట్టి తాగునీటి సమస్య లేకుండా చూడాలని పంచాయతీ సిబ్బందిని సర్పంచ్ రాచినేని శ్రీనివాసులు ఆదేశించారు.



## జిల్లా కురుబ యూవత అధ్యక్షులుగా
# గొట్లూరు అనిల్ నియామక ఉత్తర్వులు

**ధర్మవరం జూన్ 06 సూర్య న్యూస్** నియోజకవర్గ పరిధిలోని గొట్లూరు గ్రామానికి చెందిన అనిల్ చౌదరిని శ్రీ సత్య సాయి జిల్లా కురుబ యువత అధ్యక్షులుగా నియమించడం జరిగింది అనంతరం అనిల్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో ఇన్ని రోజులు కష్టపడి కురుబ సంఘం అభివృద్ధికై కృషి చేసినందుకు నా శ్రమను గుర్తించి నాకు సత్యసాయి జిల్లా కురుబ యువత అధ్యక్షులుగా బిజెపి రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షులు జబ్బల శ్రీనివాసులు,ప్రధాన కార్యదర్శి వశికేరీ లింగమూర్తి, ప్రచార కార్యదర్శి చిరుతల విఠల్ గౌడ్ ,ఈసీ మెంబర్ దివిటీ సోమశేఖర్ గారు, కురుబ యువత రాష్ట్ర అధ్యక్షులు కృష్ణంరెడ్డి పల్లి కాటమయ్య చేతుల మీదుగా నియామక పత్రం అందజేయడం జరిగినది.నాపై నమ్మకంతో శ్రీ సత్య సాయి జిల్లా కురుబ యువత అధ్యక్షులుగా నాకు ఈ అవకాశం ఇచ్చిన రాష్ట్ర అధ్యక్షులు మరియు కురుబ యువత అధ్యక్షులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.ఈ పదవి కాలంలో సత్య జిల్లా వ్యాప్తంగా కురుబ యువత మండల , గ్రామ కమిటీలను వేసి సంఘం యొక్క బలోపేతానికి , కురుబల సమస్యలపై నిర్విరామంగా రాజీలేని పోరాటం చేస్తానని తెలియజేస్తున్నాను అని అన్నారు.




## కొత్తూరు సుబ్బరాయుడు సన్నిధిలో శివాలయం పునః నిర్మాణమునకు
# భూమి పూజ చేసిన ఎమ్మెల్యే

**పాణ్యం జూన్ 06 సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలసిన శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నాగలింగేశ్వర స్వామి పునః నిర్మాణం నిమిత్తం ఎమ్మెల్యే గౌరు చరిత రెడ్డి శుక్రవారం భూమి పూజ చేశారు. ఆలయ ఈవో రామకృష్ణ శిథిలావస్థలో ఉన్న నాగలిం గేశ్వర స్వామి దేవస్థానం పునః నిర్మాణం నిమిత్తం ప్రభుత్వ సర్వ శ్రేయోనిది నుండి 1,కోటి 25 లక్షల రూపాయలు మంజూరు అయ్యింది అన్నారు.ఈ సందర్భంగా ఆలయ మర్యాదలతో ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డికి స్వాగతం పలికి అభిషేకములు,అర్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం భూమి పూజ చేసి శిలాఫలకమును ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు నారాయణస్వామి, సురేష్ స్వామి,ఆలయ సిబ్బంది,తెదేపా మండల కన్వీనర్ జయరామిరెడ్డి, కొత్తూరు గ్రామ నాయకుడు మిలిటరీ సుబ్బారెడ్డి, ఎంపీటీసీలు రంగా రమేష్,భాస్కర్ రెడ్డి ఇతర మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## సోషల్ సర్వీసు ఆధ్వర్యంలో 21400 ఆర్థిక సహాయం అందించిన
# జోడాల మిత్రబృందం

**తాళ్ళపూడి జూన్ 06 సూర్య న్యూస్ :** మండల పరిధిలోని ధర్మవరం గ్రామం లో పల్లి కనకదుర్గ మహాలక్ష్మి అనే అమ్మాయికి రక్త హీనత మరియు పిట్స్ వ్యాధితో బాధపడుతూ 2 నెలల పాప తో హాస్పిటల్ లో ఉండగా ఆమె పరిస్థితి తెలుసుకొని జోడాల వెంకట్ మరియు చిడిపి దేవోక్తి సోషల్ సర్వీసు అబెద్నగో ఇద్దరు తమ స్టేటస్ ద్వారా మిత్రులను కోరగా 100 నుండి 1000 వరకు ఉద్యోగులు, స్నేహితులు, బంధువులు జోడాల వెంకట్ అకౌంట్ నకు జత చేశారు.ఈ సందర్భంగా తాళ్లపూడి మండలం లోని అంగన్వాడీ టీచర్స్ మరియు వర్కర్స్ 6000 రూపాయలు, చల్లా వెంకట్రావు, నిరంజన్,అన్నపూర్ణ డాక్టర్, గుప్తా ,ఆశావల్లి , నూనావతు శ్రీనివాస్ ఇలా అందరూ తమ సాయం అందించారు మొత్తం 21400 అమ్మాయికి అందించారు సాయం చేసిన వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు జోడాల అన్నారు అంగన్వాడీ టీచర్ జ్యోతి మాట్లాడుతూ ఏ.ఎస్. ఓ చేసే మంచి పనులలో మేము కూడా చిన్న సహాయాలు చేస్తున్నాం వారు అభినందనీయులు అన్నారు.ఈ అమ్మాయికి చిన్న వయస్సులో పెళ్లి జరగడం మరియు వివిధ ఇబ్బందులు రావడం బాధాకరం అని మంచి పౌష్టిక ఆహారం తీసుకొని ఆరోగ్యంగా ఉండాలి అని అన్నారు అబెద్నగో మాట్లాడుతూ అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమం లో కుటుంబ సభ్యులు ధర్మవరం ప్రజలు పాల్గొన్నారు.



# ఎన్టీఆర్ సేవ ట్రస్ట్ ను ప్రారంభించిన కస్తూరి మాచినేని

## అధిక సంఖ్యలో బ్లడ్ డొనేట్ చేసిన టిడిపి కూటమి కార్యకర్తలు

**రైల్వే కోడూరు జూన్ 06 సూర్య న్యూస్ :** చిట్వేలి మండలంలోని తెలుగుదేశం పార్టీ యువ నాయకులు కాకర్ల నాగార్జున ఏర్పాటు చేసినటువంటి ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ ను రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కస్తూరి విశ్వనాథ నాయుడు ప్రముఖ పారిశ్రామికవేత్త తెలుగుదేశం సీనియర్ నేత మాచినేని విశ్వేశ్వర నాయుడు ప్రారంభించారు. ఈ సందర్భంగా కస్తూరి విశ్వనాథ నాయుడు మాట్లాడుతూ ఎన్నో రకాలుగా సేవ చేయవచ్చు కానీ ప్రత్యక్షంగా ప్రజలకు ఉపయోగపడే విధంగా సొంత నిధులతో సేవ చేయడం చాలా గర్వించదగ్గ విషయం దానిని మానవసేవే మాధవ సేవ అని ఈ సందర్భంగాతెలియజేశారు ఎన్టీఆర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో చేయడం గర్వకారణం అన్నారు రెండు మినరల్ వాటర్ ప్లాంట్స్ మరియు రెండు బాడీ ఫీచర్స్ పేద ప్రజల కొరకు ప్రారంభించడం పెద్ద ఎత్తున రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం నాకు చాలా ఆనందంగా ఉందన్నారు అంతేకాకుండా భవిష్యత్తులో పేద ప్రజల కొరకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలను పొందాలని ఈ సందర్భంగా ఆకాంక్షిస్తున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి, లోకేష్, చిన్న పరిశ్రమల శాఖ చైర్మన్ కేకే చౌదరి తెలుగుదేశం పార్టీ సాంస్కృతిక విభాగ అధ్యక్షులు పంతగాని నరసింహ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ మాజీ చిట్వేల్ ఇంచార్జ్ గుండాయ నాయుడు, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు ఎన్ డి ఏ సేవా ట్రస్ట్ సభ్యులు కూటమి నాయకులు పాల్గొన్నారు.





## ప్రతిభ అవార్డుకు ఎంపికైన
# ఉషాకిరణ్ విద్యార్థులు

**ఉషాకిరణ్ కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి**

**వేంపల్లె జూన్ 06 సూర్య న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వము పదవ తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డులు ఇవ్వనున్నది. ఈ ప్రతిభ అవార్డుకు వేంపల్లె ఉషాకిరణ్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పూనేటి తేజేష్ పడమటింటి కేశవానందు ఎంపికైనట్లు కరస్పాం డెంట్ బిఎస్ రమణారెడ్డి తెలియజేశారు.ఈ సందర్భంగా పాఠశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో కరస్పాండెంట్ విద్యార్థులను అభినందించారు. 9 వ తేదీ కడప జిల్లా కేంద్రంలో జరగనున్న అవార్డుల ప్రధానోత్సవం లో విద్యార్థులకు ప్రముఖులు అవార్డును ప్రధానం చేయనున్నట్లు ఆయన తెలియజేశారు.తమ పాఠశాల విద్యార్థులు సాధించిన విజయం పట్ల కరస్పాండెంట్ బిఎస్ రమణారెడ్డి, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.భవిష్యత్తులో ఈ చిన్నారులు మరింత ఉన్నతంగా రాణించాలని వారు ఆకాంక్షించారు.



# నూతన నటీ నటీమణులకు ఆహ్వానం

**పులివెందుల టౌన్ జూన్ 06సూర్య న్యూస్:** శ్రీ నటరాజ లక్ష్మీ నరసింహ మూవీస్ వారు శ్రవణ్ కుమార్ దర్శకత్వంలో విద్యా దీపం సినిమా నిర్మిస్తున్నారు.ఈ సినిమాలో ముత్తుమల లోకేష్ హీరో ( సఖి హీరో) మరియు సావిత్రి కృష్ణ హీరోయిన్(సినిమా పిచ్చోడు) పల్లవి హీరయిన్ మరియు రాఘవేంద్రరెడ్డి రామ్ లక్ష్మణ్ రెడ్డి లు ప్రధాన పాత్రలో నటించనున్నారు.మిగతా పాత్రల కోసం గవర్నమెంట్ ఉమెన్స్ జూనియర్ కాలేజ్ లో 8-6-2025 ఆదివారం ఆడిషన్స్ నిర్వహిస్తున్నామని పాల్గొనదలచినవారు 1.8074007819 డైరెక్టర్...ఎస్.కె 2.7981428780 ఎడిటర్...రవి 3.9160608077 రాఘవేంద్రరెడ్డి, యాగంటి 4. 9440456715 రామ్ లక్ష్మణ్ రెడ్డి నెంబర్లను సంప్రదించి తమకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవలసిన కోరారు.



## కొత్తూరు సుబ్బరాయుడు సన్నిధిలో
# హైదరాబాద్ ఎస్పీ పూజలు

**పాణ్యం జూన్ 06 సూర్య న్యూస్:** మండల పరిధిలోని ఎస్,కొత్తూరు గ్రామంలో వెలసిన ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ వల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారిని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ మల్కాజ్ గిరి సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ పద్మజా రెడ్డి శుక్రవారం నాడు సందర్శించారు. వీరికి ఆలయ ఈవో రామకృష్ణ ప్రధాన అర్చకులు నారాయణ స్వామి,సురేష్ స్వామి,ఆలయ సిబ్బంది పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామి వారికి అభిషేకములు,అర్చనలు విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఆశీర్వాద మండపం నందు పూల మాల శాలువాలతో సత్కరించి,స్వామివారి ప్రతిమను,ప్రసాదమును వారికి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ కుటుంబ సభ్యులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.



## యోగాంధ్ర ఏర్పాట్లను...
# పరిశీలించిన అధికారులు



**మహానంది జూన్ 06 సూర్య న్యూస్** మహానంది దేవస్థానంలో శనివారంనిర్వహించే యోగాంధ్ర ఏర్పాట్లను మండల అధికారులు పరిశీలించారు.శుక్రవారం తహశీల్దార్ రమాదేవి, ఎంపీడీవో మహబూబ్ దౌలా, ఎస్సై ఎన్ .రామ్మోహన్ రెడ్డి, ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి, అంతర్జాతీయ యోగ దినోత్సవం సందర్భంగా, మహానందిలో జరిగే యోగాంధ్ర కార్యక్రమాల పనులను పరిశీలించి, అక్కడి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈవో మధు, ఈవో ఆర్డి నాగేంద్రుడు, తదితరులు పాల్గొన్నారు.

# ఫోర్త్ ఎస్టేట్ కు బాసటగా కూటమి సర్కార్..!

## ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ (ఐరా) కార్యాలయ ప్రారంభించిన న్యాయ,మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డీ ఫరూఖ్

**నంద్యాల జూన్ 06 సూర్య న్యూస్ :** ప్రభుత్వం అందించే పథకాలను,ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల దరికి చేరుస్తూ ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెస్తూ సావధానంగా పరిష్కరించేందుకు నిరంతరం కృషి చేస్తున్న ఫోర్త్ ఎస్టేట్ (పాత్రికేయ) రంగానికి కూటమి సర్కార్ బాసటగా నిలుస్తుందని న్యాయ,మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డీ ఫరూఖ్ అన్నారు.శుక్రవారం ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జిల్లా కార్యాలయాన్ని ఐరా రాష్ట్ర అధ్యక్షులు జయప్రకాష్ నారాయణ ఆధ్వర్యంలో మంత్రి ప్రారంభించారు.ఈ సందర్భంగా న్యాయ,మైనార్టీ శాఖ మాత్యులు ఎన్.ఎమ్.డీ ఫరూఖ్ మాట్లాడుతూ జర్నలిస్టులు న్యాయమైన హక్కులను కాపాడేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. గతంలో కూడా చంద్రబాబు నాయుడు హయాంలో వర్కింగ్ జర్నలిస్టులకు అనేక రకాలుగా లబ్ది చేకూర్చామన్నారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేస్తానన్నారు. రాష్ట్రంలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్ జారీ అయ్యేలా సమాచార శాఖ మంత్రికి సిఫారసు చేయనున్నామన్నారు. ఐరా కుటుంబ సభ్యులు కోరిన విధంగా 6 హామీలను నెరవేర్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి,అధికారుల వద్దకు ఈ సమస్యలను తీసుకువెళ్లి పరిష్కారం చేయిస్తానన్నారు. జిల్లాలో ఒక విప్లవానికి నాందిగా ఐరా నిలవాలన్నారు. కొత్తగా ఏర్పడిన ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ కుటుంబ సభ్యులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు.తెలుగు యువత నాయకులు ఫయాజ్ భాషా మాట్లాడుతూ జర్నలిస్టులు స్వేచ్ఛగా వార్తలు రాయడానికి ప్రభుత్వం ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించిందన్నారు. ప్రభుత్వానికి ప్రధాన వారధిగా ఉన్న జర్నలిస్టులకు కూటమి ప్రభుత్వం అండగా ఉందన్నారు. జర్నలిస్టులంతా ఏక తాటి పైకి వచ్చి అన్యాయాన్ని ఎదిరించాలన్నారు. సమాజంలోని సమస్యలను పరిష్కరించడంలో జర్నలిస్టుల కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. రానున్న రోజుల్లో పాత్రికేయులకు మంచి రోజులు వస్తాయని అన్నారు.అనంతరం నేషనల్ విద్యా సంస్థల అధినేత ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ.. జర్నలిస్టులు ఐకమత్యంగా ఉండాలన్నారు. జర్నలిస్టుల వెల్ఫేర్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపుతుందన్నారు. గతంలో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు హయాంలో వర్కింగ్ జర్నలిస్టుల కోసం ట్రిపుల్ బెడ్ రూమ్,ఉచిత బీమా వంటి సదుపాయాలు కల్పించారని గుర్తు చేశారు.అంతే కాకుండా అత్యంత ఇబ్బందికర ప్రాంతాలలో కూడా వార్తలు అందిస్తూ ప్రజలను అప్రమత్తం చేసిన జర్నలిస్టు సైనికులకు సలాం తెలిపారుఅనంతరం ఉర్దూ డిస్ట్రిక్ట్ ఇన్స్పెక్టర్ అస్మదుద్దీన్ మాట్లాడుతూ వార్తల ప్రచురణలో పాత్రికేయులు ఎన్ని ఇబ్బందులు ఎదురైనా.. ఎలాంటి పరిస్థితిల్లో కూడా వార్తలు అందించడం విశేషం అన్నారు. నంద్యాల జిల్లాలో ఏర్పడిన నూతన ఐరా మరో అధ్యాయం లిఖించాలన్నారు. ఆదర్శప్రాయంగా వార్తలు అందిస్తూ ప్రజలకు మంచి చేయాలని కోరారు.మాజీ కౌన్సిలర్ మిద్దె చిన్న హుస్సేని,గోస్పాడు మండల కన్వీనర్ తల రెడ్డి మాట్లాడుతూ ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ ప్రారంభోత్సవానికి మంత్రి ఫరూఖ్ తో కలిసి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాయ శాఖ మంత్రి ఫరూఖ్ అని విధాలుగా పాత్రికేయులకు సహాయ సహకారాలు అందిస్తూ వారి సంక్షేమం కోసం పని చేస్తారని,ప్రభుత్వం నుంచి పాత్రికేయుల హక్కులను సాధించడం కోసం ఐరా పని చేయాలని అన్నారు.అనంతరం జరిగిన కార్యక్రమంలో మంత్రి ఫరూఖ్ చేతుల మీదుగా 25 మంది సీనియర్ పాత్రికేయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించి వారి అనుభవాలను ఐరా సభ్యులతో పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రిపోర్టర్స్ అసోసియేషన్ జాతీయ కార్యదర్శి జాషువ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు సుబ్బారాయుడు, జయ ప్రకాశ్, గౌరవ సలహాదారులు దేవేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శరత్ బాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు విజయ్ బాబు, జిల్లా అధ్యక్షులు లెజెండ్ శీను, జిల్లా ప్రధాన కార్యదర్శి రంగా రావు సన్మాన గ్రహీతలు సీనియర్ పాత్రికేయులు కంభం సతీశ్ కుమార్కిషోర్ షరీఫ్ రమణ రెడ్డి, పసుపులేటి జనార్ధన్, జాకీర్, హుస్సేన్, నాగ ప్రసాద్, గంగాధర్, రెడ్డి, వెలుగొండారెడ్డి, నాగవర్ధన్ రెడ్డి, చల్లా మధుప్రదీప్,మహేష్, పవన్ గౌడ్, బాబురాజేష్వి, జయానంద్, చింతల పల్లె వాసు తదితరులు మరియు టీడీపీ నాయకులు మండ్ల గుర్రప్ప న్యాయవాది బాల స్వామి,జనసేన నాయకులు పిడతల సుధాకర్, సందీప్ పాల్గొన్నారు.








### నేడు బక్రీద్ సందర్భంగా శిల్పారామంలో
# ప్రత్యేక కార్యక్రమాలు

**పులివెందుల టౌన్ జూన్ 06సూర్య న్యూస్:** సంస్కృతి సంప్రదాయాల సమాహారం పులివెందుల శిల్పారామం నందు బక్రీద్ పండగ సందర్భంగా నిర్వహించు సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా, శ్రీ లక్ష్మీనరసింహస్వామి చెన్నూరు దమ్ బిర్యాని వారి సహకారంతో, తేదీ-07-06-25,( శనివారం) సాయం త్రం 5-30 నిమిషాలకు పులి వెందుల యువ రాజా డాన్సింగ్ స్కూల్ చిన్నారులచే శాస్త్రీయ మరి యు జానపద, సినీ నృత్య ప్రదర్శన నిర్వహించబడునని శిల్పారామం పరిపాలన అధికారి టి.విశ్వనాథరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కావున పట్టణ ప్రజలు విరివిగా పాల్గొని సదరు కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా ఆయన కోరారు.

### షైనింగ్ స్టార్స్ అవార్డుకు ఎంపికైన
## ఎఫ్ఆర్ హై స్కూల్ విద్యార్థి బండారి అఖిల

**దేవనకొండ జూన్ 06 సూర్య న్యూస్:** మండల కేంద్రమైన ఎఫ్ ఆర్ హై స్కూల్ లో పదవ తరగతి చదివిన బండారి అఖిలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన షైనింగ్ స్టార్స్ అవార్డుకు



ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు బి.ఉచ్చిరప్ప మరియు కరస్పాండెంట్ పి.రఘునాథ్ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ విద్యార్థికి సైనింగ్ అవార్డుతో పాటు మెడల్ మరియు 20వేల రూపాయల నగదును కూడా ఇస్తున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించినట్లు వారు తెలిపారు. పదవ తరగతిలో అత్యధిక మార్కులు వచ్చిన విద్యార్థులకు ఇలాంటి ప్రోత్సాహక బహుమతులు ఇవ్వటం వల్ల విద్యార్థులలో విద్యా ప్రమాణాలు మెరుగుపడతాయని వారు అన్నారు. అలాగే ఈ అవార్డుల వల్ల కుటుంబాలకు సమాజంలో మంచి గౌరవం కూడా లభిస్తుందనిఅన్నారు. ఇలాంటి అవార్డులు విద్యార్థులకు వారి భవిష్యత్తుకు ఎంతో ఉపయోగపడతాయని వారు తెలిపారు.ఇలాంటి అవార్డులు మా ఎఫ్ఆర్ హై స్కూల్ విద్యార్థికి రావటం చాలా శుభసూచకమని అన్నారు. బండారి అఖిలను అభినందిస్తున్నట్లు వారు తెలిపారు.

## ఎక్కువ మంది పిల్లల్ని కనమని చెప్పడం విడ్డూరం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి తులసి రెడ్డి

**వేంపల్లె జూన్ 06 సూర్య న్యూస్:** ఎక్కువ మంది పిల్లల్ని కనండి, జనాభా పెరగాలి, యిది అత్యంత అవశ్యం అని ముఖ్య మంత్రి చంద్ర బాబు నాయుడు పదేపదే చెప్పడం



విడ్డూరం, హాస్యాస్పదం అని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి ఎన్. తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లె లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రపంచంలో 242 దేశాలున్నాయని, ప్రపంచ జనాభా 809 కోట్లని ,ఇందులో మన దేశ జనాభా 144 కోట్లని అన్నారు. చైనా జనాభా 142 కోట్లు, అమెరికా జనాభా 34 కోట్లు, ఇప్పటికే చైనాను దాటి నెంబర్ వన్ స్థానం లో ఉన్నాము. మన దేశంలో, రాష్ట్రం లో నిరుద్యోగం, నిరక్షరాస్యత, పేదరికం ఎక్కువగా వున్నాయి. జపాన్, మరికొన్ని అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గి పోతూ వుంది, వృద్ధులు ఎక్కువై పోతున్నారు. మనకూ ఆ పరిస్థితి రాకుండా ఉండాలంటే ఎక్కువ మంది పిల్లల్ని కనాలని ముఖ్య మంత్రి చెప్పడం సమర్థనీయం కాదు. జపాన్ ఇప్పటికే అభివృద్ధి చెందిన దేశం. ఆ దేశ జనాభా కేవలం 12 కోట్లు మాత్రమే, జన సాంద్రత కూడా 340, మన కంటే తక్కువ. కాబట్టి ముఖ్య మంత్రి ఈ విషయం లో పునరాలోచించాలని తులసి రెడ్డి విజ్ఞప్తి చేశారు.

## శ్రీచైతన్య విద్యార్థులకు ప్రతిభా అవార్డు

### సిఎం చేతుల మీదుగా నగదు బహుమతి

**వేంపల్లె జూన్ 06సూర్య న్యూస్:** స్థానిక శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులకు ప్రతిభా అవార్డు వరించింది. 2024-25 విద్యా సంవత్సరానికి





సంబంధించి పదోతరగతి పరీక్షల ఫలితాల్లో జీ.సాయినాథ్ 597, గురుభావన 595 మార్కులతో అద్భుతమైన ప్రతిభ కనబరిచారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతిభా అవార్డుకు ఈ విద్యార్థులు ఎంపిక య్యారు. సిఎం చంద్రబాబు చేతుల మీదుగా నగదు బహుమతి, ప్రశంస పత్రంతో పాటు ట్యాబ్ లు అందుకోనున్నారు. ప్రతి ఏడాది తమ పాఠశాల నుంచి విద్యార్థులు ప్రతిభా అవార్డుకు ఎంపికవుతున్నట్లు కరెస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి తెలిపారు. చదువులతో పాటు క్రీడల్లో కూడా రాణించడం తమ పాఠశాల ప్రత్యేకత అని అభిప్రాయపడ్డారు.డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డిలు విద్యార్థుల ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేశారు.

## సీఐ మస్తాన్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

**గుంతకల్లు జూన్ 06 సూర్య న్యూస్ :** జిల్లా ఏస్పీ జగదీష్ ఆదేశాల మేరకు వాహన తనిఖీలు పోలీసులు విస్తృతంగా వాహనాలు తనిఖీలు చేపట్టినట్లు మస్తాన్ సీఐ



తెలియజేశారు.హనుమాన్ సర్కిల్ నందు సీఐ మస్తాన్ ఆధ్వర్యంలో వాహన తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిమితికి మించి ప్రయాణీకులను ఆటోలలో తరలిస్తే చర్యలు తప్పవని సూచించారు. ద్విచక్రవాహనం నడిపేవారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,సెల్ ఫోన్ డ్రైవింగ్, డ్రంకన్ డ్రైవ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. మైనర్ల వాహనాలు నడిపి రోడ్డు ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని కావున తల్లిదండ్రులు వారిపై నిఘా ఉంచి మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలియజేశారు.అతివేగం, ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, ఓవర్‌లోడింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్, సెల్ ఫోన్ డ్రైవింగ్, ఆటో సైడ్ సిట్టింగ్, డెఫెక్టివ్ నంబర్ ప్లేట్స్, అనధికార పార్కింగ్ మొదలైన ఉల్లంఘనలకు జరిమానాలు విధించారు.

## ముస్లింలకు ఉదయభాను బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

**జగ్గయ్యపేట జూన్06 సూర్య న్యూస్ :** బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీకగా ముస్లిం సహోదరులు ఆనవాయితీగా చేసుకోవడం జరుగుతుందని ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ



అధ్యక్షులు సామినేని ఉదయభాను శుక్రవారం ప్రకటనలో తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా అన్ని మసీదుల వద్ద బక్రీద్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తారని వెల్లడించారు.ప్రత్యేకంగా జనసేన పార్టీలో ఉన్న ముస్లిం మైనార్టీ సోదరులకి బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. భారతదేశంలో కుల మతాలకతీతంగా అన్ని పండుగలు నిర్వహించుకోవడం భిన్నత్వంలో ఏకత్వం కనిపిస్తుందని అన్నారు.

# పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న పనులు పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా


**నంద్యాల జూన్ 06సూర్య న్యూస్:** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణాల పనులను జూన్ 12వ తేదిలోపు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో పిఎంశ్రీ స్కూల్స్ (ప్రధాన మంత్రి స్కూల్స్ ఫర్ రైజింగ్ ఇండియా) లో నిర్మిస్తున్న రసాయన ప్రయోగశాల, ప్లే గ్రౌండ్స్, కిచెన్ గార్డెన్స్, లైబ్రరీలపై పిఎంశ్రీ స్కూల్స్ ప్రధాన ఉపాధ్యాయులు, ఎఈలు, సెక్టోరల్ ఆఫీసర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. సమావేశంలో సమగ్ర శిక్ష ఎపిసి ప్రేమాంత్ కుమార్, ఎస్ఎస్ఎ ఈఈ శ్రీనివాసులు, డిఈ నాగభూషణం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ పిఎంశ్రీ స్కూల్స్ లో పెండింగ్ ఉన్న నిర్మాణ పనులను ఈ విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి జూన్ 12వ తేదిలోపు పూర్తి చేయాలని సమగ్ర శిక్ష ఇంజనీర్లను ఆదేశించారు. పాఠశాలల్లో పనులు



పూర్తి అయిన నిర్మాణాలకు సంబంధించి సంబంధిత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు పనులు సంతృప్తికరంగా ఉన్నట్టు ధృవీకరించాలన్నారు. అలాగే పూర్తయిన నిర్మాణాలపై ఇంజనీర్లు నాణ్యతకు సంబంధించిన సర్టిఫికేట్ ఇవ్వడంతో పాటు సంబంధిత బిల్లులను ఎం బుక్ లో నమోదు చేసి అప్లోడ్ చేయడం ద్వారా నిధులు విడుదల వుతాయని కలెక్టర్ తెలిపారు.పాఠశాలలో విద్యార్థులకు అవసరమయ్యే టాయిలెట్స్ ముందుగా పూర్తి చేసి వాటికి వాటికి ట్యాప్ కనెక్షన్లు బిగించి రన్నింగ్ వాటర్ సదుపాయం కల్పించాలన్నారు. నిర్మాణ పనులను భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడేలా నాణ్యతతో నిర్మించాలన్నారు. అదే విధంగా మోడల్ స్కూల్స్ లో ఏర్పాటు చేసిన సోలార్ ఫలకలను గ్రిడ్ కు అనుసంధించాల్సిన పాఠశాలలు ఎన్ని ఉన్నాయనే సంబంధిత వివరాల నివేదికను ఇవ్వాలని ఎపిసిని కలెక్టర్ ఆదేశించారు.

### ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులుకు..
## అభినందనలు తెలిపిన ఆళ్ళ

**విజయవాడ జూన్ 06 సూర్య న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార బ్యాంకు -ఆప్కాబ్ చైర్మన్ గా ఉంగుటూరు మాజీ శాసన సభ్యులు ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షులు గన్ని



వీరాంజనేయులు నేడు పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. అనంతరం గన్నవరం ఏబీ కన్వెన్షన్ లో జరిగిన అభినందన సభ లో నాగార్జున సాగర్ ఎడమ కాలువ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్, సాగు నీటి వినియోగ దారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు గన్ని వీరాంజనేయులు ను శాలువ తో ఘనంగా సత్కరించి పూల బొకే అందచేయడం జరిగింది. అనంతరం ఇదే విషయమై ఈరోజు సాయంత్రం గన్నవరం నుండి ఆళ్ళ వెంకట గోపాల కృష్ణారావు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ఉమ్మడి 13 జిల్లాల పరిధిలో 56,000 కోట్ల టర్నోవర్ కలిగి అతి పెద్ద రైతుల సంస్థ గా ఉన్న అప్కాబ్ కు నూతన చైర్మన్ గా గన్ని వీరాంజనేయులు ను నియమించడం సహకార రంగంలో రైతులకు ఎంతో ఉపయోగం అన్నారు.

## ఉచిత సమ్మర్ వాలీబాల్ శిక్షణ ముగింపు

### క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహం,శారీరక దృఢత్వం పెంపొందుతుంది
### కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

**మిర్యాలగూడ జూన్ 06 సూర్యన్యూస్:** మండలం లో చింతపల్లి ఇందిరమ్మ కాలనీ లో డి వై ఎస్ ఓ ఆధ్వర్యంలో మే నెల నుంచి జూన్ 6 తారీకు వరకు సమ్మర్ వాలీబాల్ క్యాంపు



నిర్వహించడం జరిగింది.ఈ వేసవిలో క్రీడల పట్ల మానసిక ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని,శారీరక దృఢత్వాన్ని పెంపొందుతుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు వేణుగోపాల్ రెడ్డి అన్నారు. ఇందిరమ్మ కాలనీ లో 30 మంది యువకులు వాలీబాల్ నేర్చుకోవడం జరిగింది.క్రీడలతో ఉల్లాసాన్ని కల్పించడానికి పట్టణ అధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, ఆర్థిక సాయంతో పాటు, సహకారాలతో ప్రోత్సహించాడని కాలనీవాసులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టౌన్ సోషల్ మీడియా కన్వీనర్ పాతూరి శరత్,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు క్రీడాకారులు,వాలీబాల్ కోచ్ జస్రత్ సింగ్, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సి అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్

**రాయదుర్గం జూన్ 06 సూర్య న్యూస్** రాష్ట్ర వ్యాప్తంగా నేడు జరుగుతున్న డిఎస్సి పోటీ పరీక్షల్లో అభ్యర్థులు ఉత్తీర్ణత సాధించి ఉపాధ్యాయులుగా తిరిగి రావాలి.వెనుకపడ్డ



రాయదుర్గం నియోజకవర్గ పరిధిలో 263 మంది డిఎస్సి అభ్యర్థులకు వంద రోజుల పాటు నిపుణులచే ప్రత్యేక ఉచిత శిక్షణ ఇప్పించాను. వారితో పాటు మరో 250మందికి చక్కటి స్టడి మెటీరియల్ కూడా ఇవ్వటం జరిగింది. ప్రతి వారం డిఎస్సి తరహాలో మోడల్ పరీక్షలు నిర్వహింపచేశాము.తమలోని ప్రతిభతో పోటీ పరీక్షలో విజేయులై సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలని నా ఆకాంక్ష.

## దొంగలు బాబోయ్ దొంగలు

**పార్వతీపురం జూన్ 06 సూర్య న్యూస్ :** దొంగతనాలతో పార్వతీపురం పట్టన ప్రజలు హడలెత్తిపోతున్నారు. శుక్రవారం వేకువజామున సుమారు గం 2:30-3:30 సమయంలో సుమారు రూ.78, 000 నగదును లాకర్లు బద్దలు కొట్టి దుండగులు అపహరించారు. పట్టణంలోని బైపాస్ రోడ్డు వద్ద ఉన్నటువంటి మహేంద్ర ట్రాక్టర్ శ్రీరంగ మోటర్ షోరూంలో ఈ ఘటన జరిగింది.ఈ ఘటనకు సంబంధించి దృశ్యాలు సి.సి.కెమెరాల్లో రికార్డ్ అయ్యాయి. అంతకు ముందు శ్రీరంగ మోటర్ షోరూం ప్రక్కనే ఉన్నశ్రీ వాసవి లారీ యూనియన్ ఆఫీసు లో దుండగులు చోరీకి యత్నించారు.ఎటువంటి నగదు దొరక్కపోవడంతో వెనుదిరిగినట్లు సమాచారం.ఈ మధ్యకాలంలో ఎక్కువగా బైపాస్ రోడ్ లో రాత్రుళ్ళు పార్కింగ్ చేస్తున్నటువంటి లారీల బ్యాటరీలును అపహరిస్తున్నట్లు లారీ యూనియన్ ఆఫీసు సిబ్బంది చేబుతున్నారు. ఇటీవలే కాలంలో జిల్లా కేంద్రంలో తరుచూ దొంగతనాలు జరగడంతో పార్వతీపురం ప్రజలు ఉలిక్కి పడుతున్నారు.








### వాహన దారులు ప్రతి ఒక్కరూ...
## లైసెన్స్ కలిగి ఉండాలి

### ఎస్ ఐ.తిరుపాల్ నాయక్

**వేంపల్లె జూన్ 06సూర్య న్యూస్, :** వాహన దారులు ప్రతి ఒక్కరూ లైసెన్స్ కలిగి ఉండాలని వేంపల్లె ఎస్ ఐ తిరుపాల్ నాయక్ తెలిపారు. శుక్రవారం తన సిబ్బందితో కలిసి స్థానిక



నాలుగు రోడ్ల కూడలిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. తగిన రికార్డులు లేని వాహనదా రులకు జరిమానాలు విధించారు. అనంతరం ఎస్ఐ తిరుపాల్ నాయక్ మాట్లాడుతూ వాహన దారులు లైసెన్స్ తో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. ట్రాఫిక్ నియమాలు పాటించడం ద్వారా రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చని అన్నారు. నిత్యం రద్దీగా ఉండే నాలుగు రోడ్ల కూడలిలో వాహనాలు ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ చేసి ట్రాఫిక్ కు అంతరాయం కలగించరాదని అన్నారు. చిన్న పిల్లల చేతికి వాహనాలు ఇస్తే వారితో పాటు వారి తల్లిదండ్రుల పైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ తిరుపాల్ నాయక్ హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ జమాల్ కిషోర్, కానిస్టేబుల్ నజీర్, రాము నాయక్ పాల్గొన్నారు.

# హెచ్చెల్సి పనులను వేగవంతం చేయండి : కాలువ శ్రీనివాసులు

### 35 కోట్లతో హెచ్చెల్సి ప్రధాన కాలువ మరమ్మతులు చేపట్టడం చాలా ఆనందాన్ని కలిగిస్తోంది

**రాయదుర్గం జూన్ 06 సూర్య న్యూస్:** చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం రూ.35 కోట్లతో హెచ్చెల్సి ప్రధాన కాలువ మరమ్మతులు చేపట్టడం చాలా ఆనందాన్ని కలిగిస్తోంది. ఏటా ఆయకట్టుదారుల కంటిమీద కునుకులేకుండా చేస్తున్న కాలువ గండ్లకు ఈ పనులతో శాశ్వత పరిష్కారం లభిస్తుంది. డి హీరేహాల్ మండలం నాగలాపురం వద్ద జరుగుతున్న హెచ్చెల్సి పనులను పరిశీలించాను. కాలువకు సాగునీరు అందేలోపు పనులు పూర్తి చేసేలా సమగ్ర ప్రణాళిక రూపొందించటం జరిగింది. ఇప్పటికే 30శాతం పూర్తయ్యాయి, జూలై ఆఖరి నాటికి దాదాపు పూర్తిచేస్తామని ఆయకట్టు దారులకు భరోసా కల్పించాను. ఈ యేడాది నీటి విడుదలపై రైతులకు ఎలాంటి దిగులు చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశాను. హెచ్చెల్సి ప్రధాన కాలువకు నాగలాపురం వద్ద దాదాపు ప్రతి ఏటాగండి పడటం జరుగుతొంది. పంట కాలంలో నీటి పంపిణీకి అంతరాయం ఏర్పడి రైతులను తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. ఐదేళ్ల వైకాపా పాలనలో ఈ సమస్యపై ప్రభుత్వం ఏనాడు పట్టించుకున్న పాపానపోలేదు. పైగా కాలువ పనులు 2025 మర్చి వరకు చేయటానికి వీల్లేదని





మారటోరియం ఉత్తర్వు ఇవ్వడం చాలా అన్యాయం. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబుకు సమస్య తీవ్రతను వివరించాము. వైకాపా విధించిన మారటోరియం ఉత్తర్వులు రద్దు చేయించాము. రాష్ట్ర అసెంబ్లీ లో సమస్యను ప్రస్థావించటంతో పాటు వివిధ సందర్భాల్లో ముఖ్యమంత్రి, సంబంధిత మంత్రులకు వివరించడం జరిగింది. ముఖ్యమంత్రి ఆమోదంతో రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు సానుకూలంగా స్పందించగా.ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ బడ్జెట్లో రూ.35కోట్లు మంజూరు చెయించారు. వీరందరి సహకారంతో కాలువ పనులు వేగంగా జరుగుతున్నాయి. రైతులకు ఇబ్బంది లేకుండా సకాలంలో పనులు పూర్తి అయ్యేలా చూడాలని అధికారులను ఆదేశించాను. తుంగభద్ర నుండి హెచ్చెల్సికి ఏటా అందాల్సిన నిఖర జలాలతో పాటు అదనపు జలాల వినియోగానికి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులను సూచించాను

వర్గీకరణ సాధించి పద్మశ్రీ తో వస్తున్న మందకృష్ణ మాదిగ కు

# ఘన స్వాగతం పలకండి

**గన్నవరం జూన్ 06 సూర్య న్యూస్ :** చెక్కవరం శివారు చింతకుంట గ్రామంలో ఏర్పాటు చేసిన భారత మాజీ ఉప ప్రధాని డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణకు



ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ హాజర వుతున్నారని గన్నవరం నియోజకవర్గ బాధ్యులు మంద వేణు మాదిగ అన్నారు విజయవాడ రూరల్ మండలం అంబాపురం పాతపాడు మండలం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ30 ఏళ్ల సుదీర్ఘ పోరాటం తర్వాత మాదిగల చిరకాల వాంఛాఐన ఎస్సీ వర్గీకరణ సాధించి భారత ప్రభుత్వం చే పద్మశ్రీ అవార్డు అందుకొని తొలిసారి గన్నవరం అడుగుపెడుతున్న మందకృష్ణ మాదిగ కు నియోజకవర్గం నుండి మాదిగలు ప్రజాసామికవాదులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘన స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి కోటా కృష్ణమోహన్ మాదిగ విజయవాడ రూరల్ మండలం ఎమ్మార్పీఎస్ ఇన్చార్జిమంత కోటేశ్వరరావు మాదిగ ఎమ్మార్పీఎస్ నున్న గ్రామ తగరం ప్రధాన కార్యదర్శి తగరం కుమార్ మాదిగ ఎమ్మార్పీ సీనియర్ నాయకులు తగరం విజయకుమార్ ప్రత్తిపాటి సుందరయ్య మాదిగ మాదిగకాటూరి అశోక్ మాదిగ తగరం శ్రీను, మాదిగ ప్రతిపాటి దావీదు తగరం అనీలు ముల్లంగి సోని తగరం పుష్ప నాదం పాల్గొన్నారు.

# వైష్ణవి దేవికి పంచామృతాభిషేకం



**చౌడేపల్లి జూన్0 6సూర్య న్యూస్:** మండలం లోని పూదిపట్ల లో వెలసిన స్వయంభు శ్రీ వైష్ణవి దేవి ఆలయంలో శుక్రవారం ఉదయమే అమ్మవారికి అభయాంజనేయ స్వామికి నాగభైరవ స్వామికి పంచామృతాభిషేకం విశేషంగా జరిగింది. అనంతరం పుంగనూరు, మదనపల్లి, చౌడేపల్లి చుట్టుపక్కల గ్రామ ప్రజలందరూ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. ఉభయ దారులు ఆలయ ధర్మకర్త వినోద్ కుమార్ ప్రసాదాలు భక్తులకు అందజేశారు.

# భక్తికి, త్యాగానికి, సహనానికి ప్రతీక 'బక్రీద్'

**ముస్లిం సోదరసోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు**

**బీఆర్ఎస్ యువనేత నల్లమోతు సిద్ధార్థ,మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు**

**మిర్యాలగూడ జూన్ 06 సూర్య న్యూస్** భక్తికి, త్యాగానికి, సహనానికి బక్రీద్ పండుగ ప్రతీక అని బీఆర్ఎస్ యువనేత, ఎన్బీఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ, మాజీ





ఎమ్మెల్యే నల్లమోతు భాస్కరరావు పేర్కొన్నారు. బక్రీద్ పండుగ సంద ర్భంగా ముస్లిం సోదరసోదరీమ ణులకు శుభాకాంక్షలు తెలిపారు. భక్తి, శ్రద్ధలతో ప్రశాంత వాతావరణంలో బక్రీద్ పండుగను జరుపుకోవాలని సూచిం చారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ ముస్లింలు బక్రీద్ పండుగను జరుపుకుంటారని అన్నారు. పేదల పట్ల జాలి, దయ కలిగి ఉండటమే బక్రీద్ ఇచ్చే సందేశమన్నారు. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని నల్లమోతు సిద్దార్థ, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు ఆకాంక్షించారు.

ఆల్ ఇండియా 3610 ర్యాంక్ సాధించిన

# అనూష మాధురి



**ఎమ్మిగనూరు జూన్ 06 సూర్య న్యూస్ :** ఐఐటి జేఈ అడ్వాన్స్ లో ఆల్ ఇండియా 3610 ర్యాంకు సాధించిన అనూష మాధురి . ఎమ్మిగనూరు విద్యారంగంలో చరిత్ర సృష్టించిన జీనియస్ గ్లోబల్ కళాశాల లో ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన అనూష మాదిరి జీనియస్ గ్లోబల్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న అనూష మాధురి ఆల్ ఇండియా ర్యాంకు సాధించడంతో జీనియస్ గ్లోబల్ కళాశాల కరస్పాండెంట్ గంగాధర్ విద్యార్థికి అభినందించారు. కరస్పాండెంట్ గంగాధర్ మాట్లాడుతూ కాలేజీకి స్థాపించిన మొదటి సంవత్సరంలోనే ఐఐటి జేఈ అడ్వాన్స్ లో ఎస్సీ క్యాటగిరి నందు విద్యారంగంలో చరిత్రను సృష్టించిన అనూష మాధురి మరెన్నో ఉన్నత విద్య అభ్యర్థించాలని తెలిపారు. మంచిర్యాల్ సాధించడానికి కృషిచేసిన కాలేజ్ అధ్యాపకులకు అనూష కృతజ్ఞతలు తెలిపింది.

నాగలాపురం ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేసిన

# ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు





**రాయదుర్గం జూన్ 06 సూర్య న్యూస్** మండలం లో నాగలాపురం ప్రభుత్వ వైద్యశాలను ఆకస్మిక తనిఖీ చేశారు. వాతావరణ మార్పుతో వస్తున్న సీజనల్ వ్యాధుల నివారణకు చేపడుతున్న ముందు జాగ్రత్తలపై వైద్య సిబ్బందితో ఆరాతీశారు. సీజన్లో ఔట్ పేషెంట్ల సంఖ్య మరింత పెరగనున్నందున అవసరమైన మందులు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. రికార్డులు పరిశీలించి ఆస్పత్రిలో అందుతున్న వైద్య సేవలపై రోగులతో ఆరాతీశారు. మెరుగైన వైద్య సేవలు అందించి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని వైద్య సిబ్బందికి సూచించారు.

# మార్కెట్ ను సందర్శించి... జిల్లా ఆసుపత్రులో పర్యటించి

**పార్వతీపురం జూన్06 సూర్య న్యూస్:** ఎమ్మెల్యే బోనెల విజయ్ చంద్ర సతీమణి అనూష శుక్రవారం ఉదయం పార్వతీపురం మార్కెట్ ను సందర్శిం చారు. మార్కెట్లో వ్యాపారులు, కొనుగోలు దారులతో మాట్లాడి వారి సాధక బాధకాలు అడిగి తెలుసుకున్నా రు. నిత్య అవసరాల ధరలు, రైతులకు గిట్టుబాటు ధరలు తదితర అంశాలపై ఆరా తీశారు. మరోవైపు మార్కెట్ సందర్శనకు వచ్చిన అనూషతో వ్యాపారులు కొనుగోలు దారులు ఆప్యాయంగా మాట్లాడి తమ కష్టసుఖాలను పంచుకున్నారు. అక్కడి సమస్యలను ఎమ్మెల్యే విజయ్ చంద్ర దృష్టికి తీసుకెళ్తానని అనూష వారికి హామీ ఇవ్వగా వారు హర్షం వ్యక్తం చేశారు. అలాగే పార్వతీపురం ఆసుపత్రిలో






పర్యటించారు. గైనకల్ వార్డులో పర్యటించి చికిత్స పొందుతున్న గర్భిణీ స్త్రీలు, బాలింతలతో మాట్లాడి వారి కష్టసుఖాలను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందుతున్న వైద్యం, సిబ్బంది సహాయ సహకారాలు గురించి ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉంటే ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్తానని వారికి హామీ ఇచ్చారు.

మల్లయ్య యాదవ్ ను కలిసిన

# అశోక్ సింహ యాదవ్




**మాచర్ల జూన్ 06 సూర్య న్యూస్ :** కోదాడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ను శుక్రవారం నాడు ఆయన కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా యాదవ ఉత్తాన్ సమితి భారత్ ఏపీ అధ్యక్షులు మున్నా అశోక్ సింహ యాదవ్ మర్యాదపూ ర్వకంగా కలిశారు. ప్రస్తుతం జరుగుతున్న రాజకీయ పరిస్థితుల గురించి, అదేవిధంగా మాచర్లలో యాదవుల పరిస్థితుల గురించి తెలుసుకున్నారు. యాదవులు అన్ని రంగాలలో అభివృద్ధి చెంది రాజ్యాధికార దిశగా ముందుకెళ్లాలని కోరారు. ఆంధ్రప్రదేశ్లో యాదవులకు సమోచిత స్థానం కల్పించడంలో ఇరు పార్టీలు వైఫల్యం చెందాయని ఆయనతో విన్నవించుకున్నారు. ఆయనతో పాటుగా గన్నేబోయిన గిరిరాజు యాదవ్, ప్రసన్న తులసి రామ్ నాయక్, వేణు యాదవ్ ఆయనను కలిశారు.

ప్రభుత్వ భూమికి కబ్జాకు యత్నం..

# అడ్డుకున్న గ్రామస్తులు

**రైల్వే కోడూరు జూన్ 06 సూర్య న్యూస్:** నియోజకవర్గం లోని ఓబులవారిపల్లి మండలం బాల్రెడ్డిపల్లి వైకోట రెవెన్యూ పొలం లో అదే గ్రామానికి చెందిన టిడిపి నాయకులు



రమణారెడ్డి తన పొలం పక్కన ఉన్న ప్రభుత్వ భూమిని రోడ్డు వేసి కబ్జాకు యత్నిస్తున్నారని ఆ కబ్జాన్ అడ్డుకొని రెవిన్యూ యంత్రాంగానికి ఫోన్లు చేసినప్పటికీ కూడా ఎవరు స్పందించలేదని పేదల భూములు పంచమని అడిగితే అసైన్మెంట్ కమిటీ పెట్టాలని పలు కారణాల చూపుతూ పేదలకు దక్కాల్సిన ప్రభుత్వ భూమిని అధికారులు లోపాయిక ఒప్పందాలతో అధికార పార్టీ టిడిపి నేతలకు కట్టు పెడుతున్నారని సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జయరామయ్య గ్రామస్తులు గ్రామస్తులు తెలిపారు. ఇప్పటికైనా రెవెన్యూ యంత్రాంగం స్పందించి భూ ఆక్రమణ అడ్డుకుని పేద ప్రజలకు పంచాలని లేనిపక్షంలో ప్రభుత్వ భూమి విస్తీర్ణ ఏర్పాటు చేయాలని గ్రామస్తులు మీడియా ద్వారా అధికారులను కోరారు.

# బోయకొండలో రాహుకాల అభిషేకం

**అన్నదానానికి విశేష స్పందన**

**చౌడేపల్లి జూన్0 6 సూర్య న్యూస్:** ప్రముఖ పుణ్యక్షేత్రం బోయకొండ గంగమ్మ దేవస్థానం లో శుక్రవారం లోకసుభిక్షం కోరుతూ రాహుకాల అభిషేకాన్ని సాంప్రదాయ పద్ధతిలో





నిర్వహించారు. ఉదయాన్నే ప్రధాన అర్చకులు వేదపండి తుల వేదమంత్రా లతో అమ్మవారికి ప్రత్యేకలంకరణ చేసి, విశిష్టాభిషేకం నిర్వ హించారు. ఈ కార్యక్రమం లో భక్తులు, ఆలయ కార్య నిర్వాహణాధికారి, ఉప కమీషనర్ జే. ఏకాంబరం, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అమ్మవారి ఆశిస్సులతో కోర్కెలు తీరిన భక్తులు ప్రతి శుక్రవారం అన్నదానం చేయడం ఆనవాయితీ గా వస్తుంది. ప్రతి వారము అమ్మవారి చే కోర్కెలు తీర్చబడిన భక్తులు దేవస్థానం ఆద్వర్యం లో అన్నదానం నిర్వహిస్తున్నారని, ఎవరైనా భక్తులు అన్నదానం చేయదలచిన వారు, విరాలాళ్ళు ఇవ్వదలచిన వాళ్ళు పరిపాలనా భవణం లో సంప్రదించవచ్చునని, ఇచ్చిన విరాలాళ్ళు కు తగిన రసీదును పొందాలని ఈ. ఓ ఏకాంబరం తెలియజేశారు.


# కుటుంబ పెద్ద మరణంతో ఆదుకున్న కలెక్టర్



**చౌడేపల్లి జూన్ 06 సూర్య న్యూస్:** మండలంలోని ఆమినిగుంట గ్రామ పంచాయతీ ఆమినిగుంటకు చెందిన వెంకట్రమణాచారి కుమారుడు మురళీ గుండెపోటుతో చనిపోయారు. ఆయనకు ఇద్దరు ఆడపిల్లలు, ఈ విషయం తెలిసిన వెంటనే జిల్లా కలెక్టర్ వారి నిధుల నుండి యాభైవేల రూపాయలను శుక్రవారం మురళీ కుటుంబ సభ్యులకు అందజేశారు.

అమ్మవారిని దర్శించుకున్న...

# మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**పామిడి జూన్ 0 6సూర్య న్యూస్:** మండల పరిధిలో గజరాంపల్లి గ్రామంలో నూతనంగా సుంకలమ్మ దేవి ఆలయ ప్రారంభోత్సవం ఉంది తప్పకుండా రావాలని ఆలయ కమిటీ సభ్యులు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ ని ఆహ్వానించారు. అందులో భాగంగానే శు క్రవారం గజరంపల్లి గ్రామంలో వెలిసినటువంటి సుంకులమ్మ దేవుని దర్శించుకుని ఆలయ కమిటీ సభ్యులతో ఇక్కడ ఈ గుడి నిర్మాణానికి వింత ఖర్చవుతుంది కాదురా ఆధ్వర్యంలోనే ప్రారంభించారా వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అందరూ సుభిక్షంగా ఉన్నారు బాబు రోజుల్లో కష్టపడిన కార్యకర్తలు అందరికీ న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

మతసామరస్యానికి ప్రతీక గా బక్రీద్

# నిర్వహించుకోవాలి

**చౌడేపల్లి జూన్ 06 సూర్య న్యూస్:** బక్రీదు (ఈదుల్ అజ్ హా) పండగను మతసామరస్యానికి ప్రతీకగా కుల, మతాలకు అతీతంగా సోదరభావంతో, శాంతియుతంగా



నిర్వహించుకోవాలని, ఈ సందర్భంగా యస్సై నాగేశ్వర్ రావు ము స్లిం సోదరులకు బక్రీద్ (ఈదుల్ అజ్ హా) పండగ శుభాకాంక్షలు తెలిపారు. బక్రీద్ మం డల వ్యాప్తంగా జరుపు కోవాలని వివిధ ప్రాంతాల్లోని మసీదుల వద్దకు బక్రీదు పండగ సందర్భంగా ముస్లిం సోదరులు సందర్శించి, ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టే అవకాశం ఉన్నందున మసీదుల వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు, ముఖ్యమైన మసీదుల వద్ద, పోలీసు స్టేషను పరిధిలోని మసీదులను కవర్ చేస్తూ పెట్రోలింగు నిర్వహించే విధంగా భద్రత చర్యలు చేపడుతున్నట్లు పీస్ కమిటీ సభ్యుల కు తెలియజేశారు. ప్రజలకు, ఇతర వాహనదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వాహనాల పార్కింగు చేసుకోవాలన్నారు. మతసామరస్యానికి ఎటువంటి విఘాతం కలగకుండా ప్రతీ ఒక్కరూ స్వీయ నియంత్రణ పాటిస్తూ, సామాజిక బాధ్యతతో వ్యవహరించాలన్నారు. ముస్లింలు-హిందువుల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే సామాజిక మాధ్యమాల్లో ప్రచారమయ్యే అసత్య ప్రచారాలను నమ్మవద్దన్నారు. మతాలు, కులాల మధ్య విద్వేషాలు రెచ్చగొట్టే వ్యక్తులు లేదా వస్తువులు కనబడితే సమాచారాన్ని డయల్ 112 లేదా స్థానిక పోలీసులకు అందించాలని ప్రజలకు యస్సై నాగేశ్వర్ రావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండలం లోని ముస్లిం సోదరులు, హిందూ సోదరులు పాల్గొన్నారు.

# ఉపాధి అవినీతి అక్రమాలపై విచారణ

**వెల్లడైన విషయాలను ఉన్నతాధికారులకు పంపిస్తాం ... జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటాం:ఏపీ డి పకీరప్ప వెల్లడి**

**రాయలసీమ కోఆర్డినేటర్ జూన్ 06 సూర్య న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో అవకతవకలపై శు క్రవారం విచారణ చేపట్టినట్లు ఏపీ డి పకీరప్ప పేర్కొన్నారు. ఉపాధి హామీ ఎపిఓ జుబేర్ అహ్మద్ ఆధ్వర్యంలో మండలంలోని కుందన గుర్తి గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతి అక్రమాలపై ఫిర్యాదు రావడంతో జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి విచారణ చేపట్టి నిజ నిర్ధారణ విషయాలు నివేదిక జిల్లా అధికారులకు పంపుతున్నట్లు తెలిపారు. జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధిలో అవినీతి జరిగినట్లు ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతికి పాల్పడినట్లు అయితే అధికారుల ఆదేశాల మేరకు తొలగించేందుకు కూడా చర్యలు తీసుకుంటామన్నారు. ఉపాధి కూలీలు సమావేశంలో విచారణలో వెల్లడించిన విషయాలను జిల్లా అధికారులకు నివేదిక పంపుతున్నట్లు తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు చర్యలు తప్పమన్నారు. తప్పు చేస్తే ఎంతటి వారైనా వదిలే ప్రసక్తి



లేదన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండా పురుషోత్తం, ఉపాధి కూలీలు, తదితరులు పాల్గొన్నారు. కుందన గుర్తి గ్రామంలో ఎన్ఆర్ఇజిఎస్ ఏపీ డి వారు గ్రామానికి వచ్చి గతంలో సర్పంచి చేసిన ఫీల్డ్ అసిస్టెంట్ పై ఫిర్యాదుల గురించి ఎంక్వయిరీ చేశారు గ్రామ ప్రజలు అందరూ మాకొద్దీ ఫీల్డ్ అసిస్టెంట్ అంటూ రాతపూర్వకంగా ఆయన ఎదురుగా సంతకాలు చేసి ఇవ్వడం జరిగింది దాదాపుగా బినామీ పేర్లు అరవై మాస్టర్ యందు హాజరుచుకుంటూ పనికి వెళ్లే వారికి కూలి తక్కువ పడుతుంది అని అడిగారు ఫీల్డ్ అసిస్టెంట్ 50 మంది పనికొస్తే 100 మంది పేర్లు రాసుకుంటూ ఉన్నందుకు వీరికి కూలి తక్కువ పడుతుంది కొలతల రూపంలో ఏ పి డి గారు చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది వారు పాల్గొన్నారు. మరియు గ్రామ పెద్దలు ఉపాధి హామీ కూలీలు సర్పంచ్ పాల్గొన్నారు.

రైతులకు సబ్సిడీపై వేరుశనగ పచ్చ రొట్టె జనుము జలగ విత్తనాలు

# పంపిణీకి సర్వం సిద్ధం

వ్యవసాయ శాఖ అధికారి ఖాదర్ బాషా

**చిన్న గొట్టిగల్ జూన్ 06 సూర్య న్యూస్ :** ఎర్ర వారి పాలెం మండల రైతులకు ప్రభుత్వం సరఫరా చేస్తున్న వేరుశనగ పచ్చ రొట్టె ఎరువుల జనుము మరియు జిలగ విత్తనాలు 9 -6 -2025 అనగా సోమవారం రైతులకు పంపిణీ చేస్తామని ఎర్రవారిపాలెం వ్యవసాయ శాఖ అధికారి ఏవో ఖాదర భాష తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శు క్రవారం పత్రిక విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు సబ్సిడీపై సరఫరా చేస్తున్న వేరుశనగ జనము జల్లగా విత్తనాలు కావలసిన రైతులు వన్ బి తీసుకుని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్దకు



సంప్రదించిబయోమెట్రిక్ ద్వారా రైతులకు కే సిక్స్ 30 కేజీలు బస్తా 1674 రూపాయలుగా ప్రభుత్వం నిర్వహించింది. అంతేకాకుండా జనము అది కిలోల బస్తా పూర్తి ధర వేయండి 90 రూపాయలు ఉండగా రైతులు సబ్సిడీ పోను 545 రూపాయలు, జిలగా పది కిలోలు బస్తా పూర్తి ధర 1230 రూపాయలు ఉండగా రైతులకు సబ్సిడీ ధర 615 రూపాయలు అంతేకాకుండా, 20 30 రకాల పంటల 10 కేజీలు బస్తా 650 రూపాయలు రైతులకు సరఫరా చేస్తామని వ్యవసాయ శాఖ అధికారి ఏవో ఖాదరభాష తెలియజేశారు. అంతేకాకుండా ఏరా వారి పాలెం మండలానికి వేరుశనగ 658 80 క్వింటాలు, జనము 69 కింటాలు, జిలగా 8 క్వింటాలు మండలానికి సరఫరా మంజూరు అయినాయని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎర్రవారిపాలెం వ్యవసాయ శాఖ అధికారి ఏవో ఖాదరభాష తెలిపారు.

# బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

: బైక్ మెకానిక్ ప్రెసిడెంట్ సాదిక్

పట్టణ ప్రజలకు బక్రీద్ పండగ శుభాకాంక్షలు



**ఎమ్మిగనూరు జూన్06 సూర్య న్యూస్:** బక్రీద్ పండుగను ముస్లిం లు భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని ఎమ్మిగనూరు టూ వీలర్ బైక్ మెకానిక్ ప్రెసిడెంట్ సాదిక్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, పంచుకునే ధర్మం, సామరస్యానికి ప్రతీక అని అన్నారు. ఇది మతపరమైనదే కాకుండా మానవీయ విలువలను కూడా కలిగి వుండే పండుగ అని తెలిపారు. ఈ పండుగను ముస్లింలు ఎంతో భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

చివరి దశకు చేరుకున్న...

# విఆర్సీ హై స్కూల్ ఆధునీకరణ పనులు


వి ఆర్ హైస్కూల్లో జరుగుతున్న పనులను పరిశీలించిన పొంగూరు షరణి

మహా సంకల్పంతో విఆర్ఐ స్కూల్ రూపురేఖలు మార్పు

మంత్రి లోకేష్ ఆశయం అదే

పేద విద్యార్థులకు ఇంటరాక్టివ్, డిజిటల్ విద్యను అందించడమే లక్ష్యం

**నెల్లూరు జూన్ 06 సూర్య న్యూస్ :** పేద విద్యార్థులకు డిజిటల్ విద్యను అందించాలని మహా సంకల్పంతో రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రివర్యులు డాక్టర్ పొంగూరు నారాయణ సంకల్పిం చిన వి ఆర్ హై స్కూల్ ఆధునీ కరణ పనులు చివరి దశకు చేరుకున్నట్లు మంత్రి నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు. కార్పొరేట్ స్కూల్స్ ని తలదన్నేలా సిద్ధమౌతున్న పేద పిల్లల పాఠశాల వి ఆర్ హైస్కూల్ ను ఆమె పరిశీలించారు. పనుల పురోగతిని అక్కడ సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రతి తరగతి గదికి వెళ్లి ఏర్పాటు చేసిన వసతులను, ఫర్నిచర్ ను, ప్లే గ్రౌండ్ ను పరిశీలించారు. పనులు నాణ్యవంతంగా వేగంగా చేస్తున్న ఎన్సిసి సిబ్బందిని ఆమె అభినందించారు.






ఈ సందర్భంగా పొంగూరు షరణి మాట్లాడుతూ వెంకటగిరి రాజా సహాయంతో విఆర్సీని అభివృద్ధిచేసారన్నారు. 1975 లో మహోన్నత ఉద్దేశంతో ఏర్పాటు చేసిన విఆర్సీకి గొప్ప చరిత్ర ఉందని తెలిపారు. ఎంతోమంది ప్రజాప్రతినిధులను, వ్యాపార వేత్తలను , మేధావులను సమాజానికి అందించిందన్నారు. అంతటి చరిత్ర ఉన్న వీఆర్సీ హై స్కూల్ ను వైఎస్సార్సీపీ హయాంలో మూత వేయడం దౌర్భాగ్యమని మండిపడ్డారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మంత్రి లోకేష్ సహకారంతో వీఆర్సీ పునః ప్రారంభానికి మా నాన్న నారాయణ సంకల్పించారని తెలియజేశారు. ఆ మేరకు ఆధునీకరణ పనుల బాధ్యత తనకు అప్పగించారని చెప్పారు. పేద విద్యార్థులకు ఇంటరాక్టివ్ , డిజిటల్ విద్యను ఈ ఏడాది నుంచి అందించబోతున్నట్లు వెల్లడించారు. ఏపీ ని డిజిటల్ ఇండియా చేయాలన్నది మంత్రి లోకేష్ బాబు ఆశయం అని తెలియజేశారు. అంతర్జాతీయ ప్రమాణాలతో దేశంలోనే రోల్ మోడల్ గా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఇంటర్ నేషనల్ స్కూల్స్ లో ఉండే స్టాండర్స్ ఇక్కడ ఉంటాయని చెప్పారు. పి 4 కింద ఇరవై మంది విద్యార్థుల కుటుంబాలను దత్తత తీసుకొంటున్నానని ప్రకటించారు. పేదపిల్లల కోసం జరుగుతున్న యజ్ఞంలో భాగస్వామిని కావటం అదృష్టంగా భావిస్తున్నానని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నేతలు, వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన నారాయణా విద్యాసంస్థల ఇంచార్జిలు ,ఎన్సీసీ మేనేజర్ లు పాల్గొన్నారు .

## కేడీసీసీబీ చేర్మెన్ గా ప్రమాణస్వీకారం చేసిన విష్ణువర్ధన్ రెడ్డి

**కర్నూలు జూన్ 06సూర్య న్యూస్:** నగరంలో స్థానిక కేడీసీసీబీ కార్యాలయంలో ఘనంగా ప్రమాణస్వీకారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీ బస్తిపాటి నాగరాజు, కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి, జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిక్కారెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు రామలింగేశ్వర రెడ్డి, డీసీఎంసీ చేర్మెన్ నాగేశ్వర యాదవ్ మరియు సీఈఓ మరియు సిబ్బంది హాజరు కావడం జరిగింది. ఈ కార్యక్రమానికి కోడుమూరు



నియోజకవర్గం తెలుగుదేశం కార్యకర్తలు నాయకులు మరియు రైతులు మరియు పాణ్యం నియోజకవర్గ తెలుగుదేశం కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా డి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ బ్యాంక్ నుండి రైతులకు వచ్చే సబ్సిడీ పై రైతులకు మరియు వ్యాపారస్తులకు అవగాహనా కల్పించి రాష్ట్రంలో 5వ స్థానములో ఉన్న బ్యాంక్ ను ఉన్నత స్థానములో నిలపెట్టడానికి బ్యాంక్ సిబ్బంది మరియు నేను కృషి చేస్తామని తెలిపారు.

# అడ్డగోలుగా అక్రమ త్రవ్వకాలు..!

పట్టించుకోని పలు శాఖల అధికారులు..?

**పెదన జూన్ 05 సూర్య న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు నిమిత్తం అప్పులు చేస్తుంటే కనీసం ప్రభుత్వానికి చలానా రూపంలో చెందాల్సిన సొమ్మును కాజేస్తున్నారంటూ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇందుకు ఉదాహరణ మండల పరిధిలోని జింజేరు, నందిగామ గ్రామాల్లో యదేచ్ఛగా పదుల సంఖ్య ఎకరాలు వ్యవసాయ భూమిని చేపల చెరువులుగా అక్రమంగా తవ్విస్తున్నారు ఇందుకు సంబంధిత శాఖ అధికారులకు లక్షలాది రూపాయల చేతులు మారినట్లుగా విశ్వసనీయ సమాచారం. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని జింజేరు బంటుమిల్లి మండలం ముంజలూరుకు సరిహద్దులోని ఎల్ పి నెంబర్ 352, 355, 357 నెంబర్లలో దాదాపు 10 ఎకరాలు 80 సెంట్లు, మిగిలిన సర్వే నెంబర్లలో 19 ఎకరాలకు పైగా ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా చేపల చెరువులను తవ్వుతున్నట్లు తెలుస్తోంది. అలాగే నందిగామ గ్రామం నుంచి భీముని గుంట గ్రామానికి వెళ్లే రహదారిలో పదుల సంఖ్యలో చెరువులను తవ్వుతున్నారు. గత రాష్ట్ర ప్రభుత్వం 2022 ఆగస్టు 31వ తేదీన సదయాక్ట్ అనుమతులు అమలులోకి తీసుకొచ్చింది. నిబంధనల ప్రకారం చెరువులను తవ్వుకోవాలంటే రెవెన్యూ, వ్యవసాయ,




నీటిపారుదల, డ్రైనేజీ, మత్స్యశాఖ అధికారుల వద్ద నుంచి అనుమతులు పొందాలి. సంబంధిత శాఖ అధికారులు అనుకూలంగా ఉందని ధ్రువీకరించిన తర్వాత ఒక్క ఎకరానికి వెయ్యి రూపాయలు చొప్పున ప్రభుత్వానికి చలానా రూపంలో జమ చేయాల్సి ఉంది. అంతేకాకుండా నిబంధన ప్రకారం దరఖాస్తు చేసుకున్న 45 రోజులకు ఈ ధ్రువీకరణ పత్రం సంబంధిత రైతుకు అంద చేస్తారు. వీరిలో ఏ ఒక్క శాఖ అధికారి నో అబ్జెక్షన్ లెటర్ ఇస్తే తవ్వకాలు చేయకూడదు. కానీ ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సదయాక్ట్ ను ఎలాంటి సమీకరణ చేయలేదు అంటే గత ప్రభుత్వం విధివిధానాలు అమలులో ఉన్నాయి. దీనివలన కేవలం ప్రస్తుతం పెదన మండలంలోని 40ఎకరాల వరకు చెరువులతో తవ్వుతున్నారు. అంటే ప్రభుత్వ రికార్డుల ధరల ప్రకారం 40,000 రూపాయలను గండి కొడుతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా చెన్నూరు, కమలాపురం, చేవేంద్ర గ్రామాల్లో కూడా ఎలాంటి అనుమతులు లేకుండానే చెరువులను తవ్వుతున్నారని ఆయా గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత ఉన్నత శాఖ అధికారులు పర్యవేక్షించి నిబంధనలు విరుద్ధంగా తవ్వుతున్న చెరువులపై కొరడా ఝులిపిస్తారో లేక నిమ్మకుండుపోతారో అన్నది వేచి చూడాల్సిందే. ఈ విషయంపై ఇంచార్జ్ ఆర్ ఐ ఈడే విజయలక్ష్మిని వివరణ కోరగా జింజేరు, నందిగామ గ్రామాల్లో తవ్వుతున్న చెరువులకు ఎలాంటి అనుమతులు లేవన్నారు. ఈ విషయం తన దృష్టికి రాలేదని వివరణ ఇచ్చారు.

## ప్రశాంతంగా కౌలు వేలం పాటలు

**రుద్రవరంజూన్ 06 సూర్య న్యూస్** మండలంలోని ఎల్లా వత్తుల గ్రామంలో దేవాలయ భూముల కౌలు వేలంపాటలు శుక్రవారం ప్రశాంతంగా జరిగాయి. వేలం పాటలో దేవాదాయ శాఖ కార్యనిర్వహణ అధికారి నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి, శ్రీ నాగేశ్వర స్వామి ఆలయాలకు సంబంధించిన భూములకు వేలంపాటలు నిర్వహించగా రూ 2 లక్షలు వచ్చినట్లు ఈవో బీవీ నరసయ్య తెలిపారు. ఈ వేలం పాటలో దేవాదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ వెంకటరమణ, ఆలయ సిబ్బంది,గ్రామ సర్పంచ్ చంద్రమోహన్, గ్రామ పెద్దలు లక్ష్మిరెడ్డి, పుల్లయ్య, కృష్ణమూర్తి రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## బాల్య వివాహాలను బహిష్కరిద్దాం

:ఆరోగ్య విద్యాధికారి పిలుపు

**రాయదుర్గం జూన్ 06 సూర్య న్యూస్** సంప్రదాయం పేరిట మూడ నమ్మకాల ఊబిలో చిక్కుకొని ఆడుతూ పాడుతూ చదువుకునే వయసులో బాలికలకు వివాహాలు చేయడం దుర్మార్గమని వాటిని బహిష్కరించాలని ఉప ఆరోగ్య విద్యాధికారి కించే లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు శుక్రవారం మండల పరిధిలోని కదిరంపల్లి గ్రామంలో కిషోరీలకు బాల్యంలో వివాహాల వల్ల జరిగే అనర్థాలు చట్ట నిబంధనలపై అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వివిధ కారణాలు చెబుతూ తల్లిదండ్రులు బాలికలకు చిన్న వయసులోనే పెళ్లిళ్లు చేయడం క్షమించరాని నేరమన్నారు అలాంటి తల్లిదండ్రులపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాల్య వివాహ నిరోధక చట్టం ప్రకారం శిక్షలు ఉంటాయని చెప్పారు బాల్యంలో వివాహాలు చేస్తే బాలికలు తల్లిదండ్రులను ప్రశ్నించాలని,పోలీసులకు ఫిర్యాదు చేయాలని, 1098 కి ఫోన్ చేసి తెలపాలని బాలికలకు సూచించారు,తాము చదువుకుంటామని చిన్న వయసులో పెళ్లిళ్లు చేయవద్దని తల్లిదండ్రులకు తెలుపుతూ నినాదాలు చేశారు .ఈ కార్యక్రమంలో ఆరోగ్య పర్యవేక్షకులు రామాంజనేయులు, సుజాత ఆరోగ్య కార్యకర్త కొల్లమ్మ అంగన్వాడి ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.





ముస్లింలు బక్రీద్ పండుగను

## భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలి

కడప జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి

**వేంపల్లె జూన్ 06 సూర్య న్యూస్:** బక్రీద్ పండుగను ముస్లింలు భక్తి, శ్రద్ధలతో జరుపుకోవాలని కడప జిల్లా టీడీపీ కార్యదర్శి సింగారెడ్డి జయ రామి రెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ బక్రీద్ పండుగ భక్తి, త్యాగం, పంచుకునే ధర్మం, సామరస్యా నికి ప్రతీక అని అన్నారు. ఇది మతపరమైనదే కాకుండా మానవీయ విలువలను కూడా కలిగి వుండే పండుగ అని తెలిపారు. ఈ పండుగను ముస్లింలు ఎంతో భక్తి, శ్రద్ధలతో జరుపుకుంటారని అన్నారు. శనివారం బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులకు సింగారెడ్డి జయ రామి రెడ్డి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.




మంత్రాలయంలో బాలికల హాస్టల్

## ఏర్పాటు చేయాలి

భేటీ బచావో బేటి పడావో ప్రకటనలకే పరిమితమా:ఆర్ ఏ వి ఎఫ్

**మంత్రాలయం జూన్ 06 సూర్య న్యూస్** మంత్రాలయంలోనే తాసిల్దార్ కార్యాలయంలో రాయలసీమ అభ్యుదయ విద్యార్థి ఫెడరేషన్ (ఆర్ ఏ వి ఎఫ్) ఆధ్వర్యంలో తహసిల్దార్ ఎస్ రవికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థి సంఘం జిల్లా కార్యదర్శి ఖాజా మాట్లాడుతూ నిత్యం వలసలకు కరువుకు నిలయమైన మంత్రాలయంలో బాలికల హాస్టల్ లేకపోవడం సిగ్గుచేటని వారు అన్నారు గత కొన్ని సంవత్సరాలుగా హాస్టల్ కోసం పోరాటాలు చేస్తున్న అధికారులు గానీ నాయకులు గానీ స్పందించకపోవడం దారుణం అని పేద విద్యార్థులకు హాస్టల్ ఏర్పాటు చేయడంలో సంబంధిత అధికారులు మీనమేషాలు లెక్కించడం హాస్యస్పదం అని వారు ఆవేదన వ్యక్తం చేశారు మంత్రాలయం నియోజకవర్గం లో బాల్యవివాహాలు ఆగాలన్న బాలికల అక్షరాస్య శాతం పెరగాలన్న హాస్టల్ ఏర్పాటు చేయాల్సిందే అని వారు కోరారు ఈ కార్యక్రమంలో నాయకులు వెంకటేష్, గౌతమ్, విజయ్ నాయక్, రవీంద్ర నాయక్ పాల్గొన్నారు.



మధుసూదన్ కుటుంబానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్...

# వ్యక్తిగతంగా రూ.50 లక్షల ఆర్థిక సాయం

మధుసూదన్ కుటుంబాన్ని పరామర్శించి మంత్రి కందుల దుర్గేష్

మధుసూదన్ పిల్లలకు చెరో రూ.22.50 లక్షలు...తల్లిదండ్రులకు రూ. 5 లక్షలు అందజేత

మధుసూదన్ కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ

**నెల్లూరు జూన్ 06 సూర్య న్యూస్** మే నెలలో జమ్ముకశ్మీర్ లో విహారయాత్రకు వెళ్లి పహల్గాం ఉగ్రదాడిలో మృతి చెందిన శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజినీర్ మధుసూదన్ రావు కుటుంబాన్ని పరామర్శించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ సూచనల మేరకు వ్యక్తిగతంగా రూ. 50 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. శుక్రవారం శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా కావలికి వెళ్లిన మంత్రి కందుల దుర్గేష్, టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్ లు కలిసి మధుసూదన్ కుటుంబీకులను కలిశారు. ఆ కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తామని ధైర్యం చెప్పారు. ఈ సందర్భంగా మధుసూదన్ ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి జనసేన అండగా ఉంటుందని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగతంగా 8వ తరగతి చదువుతున్న మధుసూదన్ కొడుకుకి రూ. 22.50 లక్షలు, ఇంటర్మీడియట్ చదువుతున్న కూతురుకి రూ. 22.50 లక్షలు, ఆయన తల్లిదండ్రులకు రూ. 5 లక్షలు ఆర్థికసాయం ప్రకటించగా తాము నేరుగా అందజేయడం జరిగిందని మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ నాడు ఈ ఘటన తెలిసిన వెంటనే డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ చలించిపోయారని తెలిపారు. ఈ క్రమంలో



మధుసూదన్ కుటుంబాన్ని ఆదుకోవాలని తమ నాయకుడు పవన్ కళ్యాణ్ నిర్ణయించిన నేపథ్యంలో తాము కావలికి వచ్చి స్వయంగా కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పినట్లు మంత్రి పేర్కొన్నారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సహాయ సహకారాలు ఆ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉంటాయని హామీ ఇచ్చారు. నరనరాల్లో దేశభక్తి నిండిన వ్యక్తి, నిజమైన మానవతావాది పవన్ కళ్యాణ్ అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఎవరైనా కష్టాల్లో ఉన్నారని తెలిస్తే సాయం చేసేందుకు వెనకాడని మనస్తత్వం తమ అధినేత పవన్ కళ్యాణ్ ది అన్నారు. ఇప్పటికే ఇబ్బందిపడుతున్న రైతులకు, ఆత్మహత్య చేసుకున్న రైతులకు లక్ష రూపాయల చొప్పున సాయం చేసిన




తమ నాయకుడు పవన్ కళ్యాణ్, ఇప్పుడు ఉగ్రవాదుల దాడిలో అన్యాయంగా బలైన మధుసూదన్ కుటుంబాన్ని నిలబెట్టాలని నిర్ణయించి వ్యక్తిగతంగా ఆర్థిక సాయం అందించినట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. తండ్రి లేడు, ఇంటికి పెద్ద దిక్కు లేదన్న బాధ చిన్నారులకు కలగకుండా ఎల్లవేళలా ఆ కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. చిన్న కార్యకర్త మొదలుకొని రాష్ట్రస్థాయి నాయకుల వరకు సైతం ఏ సహకారం కావాలన్నా పార్టీ తరపున అండదండలుగా నిలబడతామన్న ధైర్యాన్ని మంత్రి దుర్గేష్ కల్పించారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

# అట్రాసిటీ కేసుల్లో పరిహారం ఏది..?

**చౌడేపల్లి జూన్ 06 సూర్య న్యూస్:** ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పరిహారం చెల్లించడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యంతో బాధితులు ఇబ్బందులు పడుతున్నారు. వివిధ



కేసులకు సంబంధించి ఫిర్యాదు దారులు కోర్టులకు హాజరయ్యేందుకు, ఇతరత్రా ఖర్చుల కోసం ప్రభుత్వపరంగా పరిహారం అందజేయాల్సి ఉంటుంది. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం 1989కు కేంద్ర ప్రభుత్వం 2016లో మరింత బలోపేతం చేసింది. ఈ చట్టం ప్రకారం బాధితులకు ప్రభుత్వపరంగా మూడు విడుతల్లో రూ. లక్ష నుండి రెండు లక్షల వరకు పరిహారం కింద చెల్లించాల్సి ఉంటుంది. ఈ సొమ్మును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన వాటా కింద బాధితునికి అందజేయాలి. అట్రాసిటీ కేసుల్లో ఎఫ్ఐఆర్ (ఫస్ట్ ఇన్ఫర్మేషన్ రిపోర్ట్) నమోదైన వెంటనే రూ.25 శాతం, పోలీసులు కోర్టుల్లో చార్జ్‌షీట్ వేయగానే 50 శాతం, శిక్ష ఖరారైన తరువాత మరో 25 శాతం పరిహారం చెల్లించాల్సి ఉంటుంది. అయితే చాలా కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత 25 శాతం పరిహారం అందుతున్నప్పటికీ ఆ తరువాత చెల్లించాల్సిన వాయి దాలు అందడం లేదని బాధితులు వాపోతున్నారు. మరికొన్ని కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదైనా పరిహారం చెల్లించడం లేదని తెలుస్తోంది. అట్రాసిటీ కేసులకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం తన వాటాను ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో పెండింగ్‌లో ఉంటున్నట్లు సమాచారం.ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో పరిహారం చెల్లించేందుకు జిల్లా పరిధిలో కలెక్టర్ చైర్మన్‌గా వ్యవహరిస్తారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోలీస్ కమిష నర్, తదితరులు మెంబర్లుగా ఉంటారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయగానే నగదును కలెక్టర్ ద్వారా నేరుగా బాధితుల బ్యాంకు అకౌంట్లలో జమ చేయాల్సి ఉంటుంది. జిల్లాకు సంబంధించి 2022 నుంచి నమోదైన కేసుల్లో చాలా వాటికి ఇప్పటి వరకు పరిహారం చెల్లించలేదు.

**అరకొరగా చెల్లింపులు:-** అట్రాసిటి చట్టం ప్రకారం మూడు విడుతల్లో పూర్తి సొమ్ము చెల్లిం చాల్సి ఉండగా అనేక కేసుల్లో ఒక్క విడుతతోనే నిలిపివేసినట్లు తెలు స్తోంది. కోర్టుల్లో హియరింగ్ దశలో ఉన్న కేసుల్లో సైతం 25 శాతం వరకే చెల్లింపులు జరగడం గమనార్హం. పరిహారం చెల్లించడంలేదు.ఉదాహరణ కు చిత్తూరు జిల్లా, చౌడేపల్లి మండలం,చాలాకాలం గ్రామంలో ఉత్తరాది హరిప్రసాద్ అనే వ్యక్తి పై అర్ధరాత్రి డేవిడ్ చంద్రకుమార్,ఇంమ్రాన్ అనే ఇద్దరు చంపుతామని బెదిరించారని,11/06/2022 ను రఫ్.ఐ.ఆర్ ఐనది.మొదటి విడుతగా 30/11/2022 ను చెల్లించాలని చెబుతున్నారు,ఐతే సదరు అట్రాసిటీ కేసు కోర్టుకు 12/01/2023 ను 04/2023 గా నమోదు కాబడిన ది.ఐతే సదరు కేసుకు సంబంధించిన రెండవ విడత పరిహారం నేటికీ చెల్లించలేదంటే అధికారులకు సదరు కేసుల విషయం లో ఎంతటి నిబద్ధత ఉందో ఇట్టే అర్థమౌతుంది.కావున ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి అట్రాసిటీ కేసుల్లో పరిహారం వెంటనే చెల్లించాలని బాదితుడు ఉత్తరాది హరిప్రసాద్ కోరుతున్నారు.

### శాంతియుత వాతావరణంలో...

## బక్రీద్ పండుగ వేడుకలు జరుపుకోవాలి

**శాంతి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**

**అన్నమయ్య బ్యూరో జూన్ 06సూర్య న్యూస్:** ప్రతి ఒక్కరూ ఆచారాల వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంచుకుని మతసామరస్యంతో వ్యవహరిస్తూ జిల్లాలో బక్రీద్





పండుగను శాంతియుత వాతావరణంలో ప్రశాంతంగా జరుపుకోవాలని జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి తెలిపారు.ఈ నెల 7న బక్రీద్ పండుగను పురస్కరించుకొని శుక్రవారం రాయచోటి కలెక్టరేట్ లో జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడుతో కలిసి..వివిధ శాఖల అధికారులు, అన్ని మతాల మత పెద్దలతో కలెక్టరు అధ్యక్షతన శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూమత సామరస్యానికి ప్రతీక అయిన అన్నమయ్య జిల్లాలో ఇటీవల మదనపల్లి నిర్వహించిన హనుమాన్ శోభా యాత్ర శాంతియుతంగా జరిగింది. అదే స్ఫూర్తితో శనివారం బక్రీద్ పండుగ కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా ప్రశాంత వాతావరణంలో జరుగుతుందన్న ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. అన్ని మతాలకు సంబంధించి చట్టాన్ని ఉల్లంఘించకుండా, శాంతియుతంగా ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగ చేయకుండా ప్రశాంతంగా పండుగను సంతోషంగా జరుపుకోవాలని అన్నారు.ముఖ్యంగా జంతువధ శాలల వద్ద ప్రభుత్వం సూచించిన నియమ నిబంధనలను ప్రతి ఒక్కరు తప్పక పాటించాలన్నారు. వధ చేసే జంతువులను కూడా అత్యంత మానవీయ కోణంలోనే నిర్వహించాలని సూచించారు. నిషేధించబడిన ఆవులు, దూడలు, ఒంటెల వధకు పాల్పడరాదన్నారు. ఎలాంటి మతపరమైన, సున్నితమైన అంశాలను సూక్ష్మ దృష్టిలో చూడకుండా.. అన్ని మతాల ప్రజలు సహనం, సంయమనంతో సంతోషంగా... సంప్రదయాలను గౌరవించుకుంటూ బక్రీద్ పండుగను నిర్వహించుకోవాలన్నారు. ముఖ్యంగా ప్రస్తుతం అతి వేగవంతంగా అసత్య లేదా తప్పుడు సమాచారం సోషల్ మీడియా ద్వారా వ్యాప్తి అయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. ఈ సోషల్ మీడియాను ఎక్కువగా ఉపయోగిస్తున్న యువతను కూడా కంట్రోల్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. అందులో భాగంగానే.. అన్ని మతాలకు చెందిన యువకులకు బక్రీద్ పండుగ నిర్వహణ, సంప్రదాయాలపై పూర్తి స్థాయిలో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందన్నారు. స్లాటర్ హౌస్ ల వద్ద ఏర్పడే వ్యర్థాలను ఎప్పటికప్పుడు తొలగించేలా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ మరియు పంచాయతీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలంలో కూడా సమావేశాలు ఏర్పాటు చేసి.. సంబంధిత పంచాయతీ, రెవెన్యూ, పోలీసు అధికారులను సమన్వయం చేసుకుంటూ జిల్లాలో బక్రీద్ పండుగ ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.24/7 : కంట్రోల్ రూమ్ ఏర్పాటుజిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు మాట్లాడుతూ.. బక్రీద్ పండుగ సందర్భంగా ఎక్కడ ఎలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా అన్ని భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేశామన్నారు. ఇందులో భాగంగా 24/7 ప్రకారం కంట్రోల్ రూమ్ ఏర్పాటుచేసి, జిల్లా నోడల్ అధికారిని కూడా నియమించినట్లు చెప్పారు. చట్టాన్ని ఎవరూ చేతుల్లోకి తీసుకోరాదని, ఏదైనా సమస్యలు ఉంటే దృష్టికి తీసుకురావాలని కోరారు. నిషేధించబడిన ఆవులు, దూడలు, ఒంటెలను ఎవరు రవాణా చేయరాదు. ప్రతి పోలింగ్ స్టేషన్ పరిధిలో రాత్రి 9 నుంచి ఉదయం వరకు పెట్రోలింగ్ టీములు ఉన్నాయని, చెక్పోస్టులలో కూడా పటిష్ట నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అందరూ చట్టాలను గౌరవించాలి, ఎవ్వరు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోరాదన్నారు. తెలియనితనంతో కొందరు చేసే చేష్టలు ఇతరులకు ఇబ్బందికరంగా మారుతాయి. అలాంటి సమయాలలో అందరూ సంవయనం పాటించాలి. ఎవరికి ఇబ్బంది లేకుండా గుర్తించిన ప్రదేశాలలోనే జంతువధ నిర్వహించుకోవాలన్నారు. బక్రీద్ పండుగను ఇతరులకు ఎవరికీ ఎలాంటి ఇబ్బంది కలుగకుండా సామరస్యంగా, సంతోషంగా జరుపుకోవాలని పేర్కొన్నారు.సమావేశంలో జేసి ఆదర్శ్ రాజేంద్రన్ మాట్లాడుతూ... స్లాటర్ హౌస్ ల వద్ద శానిటేషన్, మంచినీటి సరఫరా చేయాలని, అలాగే అంతరాయం లేని నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే ఎక్కడా ఎలాంటి సంఘటనలు జరగకుండా పోలీస్, రెవిన్యూ యంత్రాంగం తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. సమావేశంలో శాంతి కమిటీ సభ్యులు మాట్లాడుతూ... చట్టం నిర్దేశించిన మార్గదర్శకాలను అనుసరించి బక్రీద్ పండుగను శాంతియుత వాతావరణంలో మతసామరస్యంగా నిర్వహించుకునేలా తమ సంపూర్తి సహాయ సహకారాలు అందిస్తామని, ఈ మేరకు అందరికీ అవగాహన కలిగేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నైదియాదేవి, డిఆర్వో మధుసూదన్ రావు, అడిషనల్ ఎస్పీలు ఎం.వెంకటాద్రి, మనోజ్ రామనాథ్ హెడ్జ్, జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి హిదాయతుల్లా, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, శాంతి కమిటీ సభ్యులు, అన్ని మతాల మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# సంపద సృష్టి అంటే విద్యార్థులను ఫెయిల్ చేయడమా :చంద్రశేఖర్ యాదవ్

**అనంతపురం జూన్06సూర్య న్యూస్:** కూటమి ప్రభుత్వం చేసిన తప్పిదం పదవ తరగతి మూల్యాంకనంకి సంబంధించి పరీక్షలను సరిగా నిర్వహించలేదని అందుకు బాధ్యులైన నారా లోకేష్ గారిని మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని అలాగే ఎవరైతే విద్యార్థులు రివెరిఫికేషన్, రీకౌంటింగ్లో డబ్బులు చెల్లించిన విద్యార్థులకు డబ్బులు తిరిగి చెల్లించాలని,పదవ తరగతి మార్కులను ఆధారంగా చేసుకుని నిర్వహించే అడ్మిషన్ ప్రక్రియకు గడువు పెంచాలని అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్ గారికి వైయస్సార్ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించడం జరిగింది తర్వాత వారు మీడియాతో మాట్లాడుతూ సంపద సృష్టి అంటే విద్యార్థులను ఫెయిల్ చేసి వారితో డబ్బులు కట్టించుకోవడమ అంటూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు,కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా వ్యవస్థ నిర్వీర్యం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని అందులో భాగంగానే పదవ తరగతి విద్యార్థుల మార్కుల అవకతవకలు అని వారంలోనే పదవ తరగతి ఫలితాలను వెల్లడించేసాం అని ఘనంగా చెప్పుకునేందుకు టిడిపి కూటమి ప్రభుత్వం చేసిన పెద్ద తప్పిదమే విద్యార్థుల భవిష్యత్తుకి గ్రహ పాటుగా మారిందని మేము రికార్డులు సృష్టించాం అని గొప్పలు చెప్పుకునేందుకు పోయి చేసిన తప్పిదమే విద్యార్థుల పాలిట శాపంగా మారిందని, వేల మంది విద్యార్థులకు మనస్థాపాన్ని మిగిల్చిందని,పదవ తరగతి అంటే జీవితంలో కీలక మలుపుగా భావించే విద్యార్థులు ఈ మార్కుల యొక్క నైపుణ్యంతోనే ఆత్మస్థైర్యాన్ని పెంచుకునే విద్యార్థులు మూల్యాంకన తప్పిదం చేసి దిద్దుకోలేని పొరపాటు ఏదైనా చేశారంటే అది మంత్రి నారా లోకేష్ గారిదే అంటూ కూటమి




ప్రభుత్వాన్ని దుయ్యబట్టారు,ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా తప్పులు దొర్లిన చరిత్ర మొట్టమొదటిసారి చూస్తున్నామని గత ప్రభుత్వంలో విద్యాభివృద్ధి జరిగితే ఈ ప్రభుత్వంలో విద్యాభివృద్ధి లాస్ట్ ర్యాంకుల్లో పోటీ పడుతుందని తెలియజేశారు జిల్లా ఉపాధ్యక్షులు మంజునాథ్ రెడ్డి, వెంకట్ మాట్లాడుతూ రాష్ట్ర చరిత్రలో విద్యావ్యవస్థకి ఒక పెద్ద మచ్చ లాగా మంత్రి నారా లోకేష్ గారి ఆధ్వర్యంలో నిర్వహించిన పదవ తరగతి మూల్యాంకనం నెలకొనిందని పక్క రాష్ట్రాలు గతంలో జగన్మోహన్ రెడ్డి గారి అభివృద్ధిని చూసి అభివృద్ధిలో పోటీ పడుతూ ఉండే కోణం ఉండేదని ఇప్పుడు విద్య వ్యవస్థను చూసి నవ్వుకునే స్థితికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని దిగజారుస్తున్నారని పదవ తరగతి విద్యార్థుల మూల్యాంకనంకు సరిపడా టీచర్లను ప్రభుత్వం కేటాయించక మరి అదే టీచర్లను సస్పెండ్ చేస్తూ చేతులు దులుపుకుంటుందని మంత్రి నారా లోకేష్ గారికి నిజంగా విద్యాశాఖను అభివృద్ధి పరచాలని భావిస్తే తక్షణం మంత్రి



నారా లోకేష్ గారు రాజీనామా చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు గారికి పుత్రోత్సాహం ఉంటే ఆయనను వేరే శాఖ అయినా బదిలీ చేయాలని కూటమి ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు నగర అధ్యక్షుడు మాట్లాడుతూ విద్యార్థుల మీద కక్ష సాధింపు చర్యలను కూటమి ప్రభుత్వం మానుకోవాలని మంత్రి నారా లోకేష్ గారి వైఖరి మారాలని ప్రభుత్వం ఒక్క పదవ తరగతి మార్కుల్లోనే కాదు అన్ని మార్కుల్లోనూ తప్పులు చేస్తుందని ఇది మంచి పద్ధతి కాదని పద్ధతి మార్చుకోవాలని కూటమి ప్రభుత్వానికి హితవు పలికారు కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాయి నితిన్, నిశాంత్ రెడ్డి,మహేష్ నాయక్ నగర ప్రధాన కార్యదర్శులు రాహుల్ రెడ్డి, షౌకత్ అలీ, ఫయాజ్, వడ్డే ప్రశాంత్, సాయి రెడ్డి,శేఖర్, వంశీ నాయుడు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## మండల ముస్లిం సోదర సోదరీమణులకు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలిపిన తెదేపా మండల సీనియర్ నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున

**దేవనకొండ జూన్ 06 సూర్య న్యూస్:** ముస్లిం సోదర సోదరీమణులకు తెదేపా మండల సీనియర్ నాయకుడు కప్పట్రాళ్ల మల్లికార్జున బక్రీద్ పండుగ శుభాకాంక్షలు



తెలియచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ జరుపుకునే పండుగ బక్రీద్ పండుగ అని ముస్లింలందరూ ఈ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని ఈ సందర్భంగా అందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా పండుగను జరుపుకోవాలని కప్పట్రాళ్ల మల్లికార్జున ఆకాంక్షించారు.జీవితంలో ఎదురయ్యే ఎలాంటి సమస్యలకు వెరవకుండా దేవునిపై విశ్వాసాన్ని కలిగి, సన్మార్గంలో జీవనాన్ని సాగించాలనే గొప్ప సందేశాన్ని బక్రీద్ పండుగ చాటుతుందన్నారు.ఈ సందర్భంగా అల్లాహ్ ఆశీస్సులు మండల ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆకాక్షించారు.

### అభం శుభం తెలియని బాలిక విషయంలో కూడా

## నీచ రాజకీయాలేనా..!

**వైసీపీ నాయకులకు కనీసం ఇంకిత జ్ఞానం ఉందా**

**మైనర్ బాలికపై అఘాయిత్యంలో పోలీసులు అరెస్టులు చేస్తున్నారు**

**ఏ పార్టీ వారు ఉన్నా..ఏ కులం వారున్నా చర్యలు తీసుకోమని చెప్పాం**

**మహిళల విషయంలోనైనా మీ వికృత రాజకీయాలు,రాతలు మానుకోండి**

**అనంతపురం బ్యూరో జూన్ 06సూర్య న్యూస్:** వైసీపీ నాయకులు ఇప్పటి వరకు శవాలను అడ్డం పెట్టుకుని నీచ రాజకీయాలు చేశారనుకుంటే.. ఇప్పుడు అమాయక మైనర్ బాలిక



విషయంలో కూడా వికృత రాజకీయాలు చేస్తున్నారంటూ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ధ్వజమెత్తారు. రామగిరి మండలంలోని కర్ణాటక సరిహద్దులో ఉన్న ఒక గ్రామంలో మైనర్ బాలికపై అఘాయిత్యం చేసిన సంఘటనలో టీడీపీ నేతలు ఉన్నారని.. వారిని పరిటాల సునీత వెనకేసు కొస్తున్నారంటూ సాక్షి దిన పత్రికలో వచ్చిన వార్త మీద తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరి ప్రోద్బలంతో ఇలాంటి వార్తలు రాస్తున్నారు.. కనీసం వివరణ తీసుకునే పద్ధతి లేదా అంటూ ప్రశ్నించారు. ఈ ఘటన తనకు తెలిసిన వెంటనే ఇందులో ఏ పార్టీ వారు ఉన్నా..ఏ కులం వారు ఉన్నా.. ఏ మతం వారు ఉన్నా... వెంటనే అరెస్ట్ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించామన్నారు. మైనర్ బాలిక పట్ల ఇంత దారుణంగా వ్యవహరించిన వారిని ఎవరైనా వెనుకేసుకొస్తారా అంటూ నిలదీశారు. ఇలాంటి సంస్కార హీనమైన ఆరోపణలు మీ కరపత్రికలో ప్రచురించడం మానుకోవాలని మండిపడ్డారు. ప్రస్తుతం ఈ కేసులో నలుగుర్ని అరెస్ట్ చేస్తే.. అందులో ఇద్దరు వైసీపీకి చెందిన వారు ఉన్నారని.. దీనికేం సమాధానం చెబుతారని నిలదీశారు. మనుషుల చావులతో ఎలాగో రాజకీయాలు చేస్తున్నారు.. మీ కుట్ర, నీచ రాజకీయాలకు కనీసం అమాయక బాధిత బాలికలను, మహిళల్ని అయినా వాడుకోకుండా ఉండాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు. ఈసంఘటనను జిల్లా ఎస్పీ కూడా సీరియస్ గా తీసుకుని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సునీత కోరారు.

### బక్రీద్ పండుగ నేపథ్యంలో పశువుల

## హత్య చేయటం అమానుషం

**- మండల విశ్వహిందూ పరిషత్**

**హొళగుంద జూన్ 06 సూర్య న్యూస్:** బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లింలు మూగ (గొర్రె ,ఆవు, ఒంటే)జీవాలను హత్య చేయటం అమానుషమని విశ్వహిందూ పరిషత్ అధ్యక్షులు మరియు బజరంగ్ దళ్ నాయ




కులు హెచ్ జె పవన్ కుమార్, సి.రామలింగ తిక్క స్వామి, మల్లికార్జున జగన్నాథ ఆచారి తుంబలం సిద్ధప్ప గాదిలింగా తదితరులు అన్నా రు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్ ఇంచార్జ్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు.అనంతరం వారు మాట్లాడుతూ బక్రీద్ పండుగ సందర్భంగా మూగజీవాలను హత్య చేసి వాటి మాంసాన్ని విక్రయించటం కానీ ఇతరత్రా చేయటం చట్టరీత్యా నేరమని ఇందుకు ఏపీ ప్రొహిబిషన్ ఆఫ్ కౌ స్లాటర్ అండ్ అనిమల్ రిజర్వేషన్ యాక్ట్ 1977 ప్రకారం గోహత్య వద్దపై నిషేధం ఉందనే తెలిపారు. మండలాలలోని ఇతర గ్రామాల్లో కూడా గోవధ జరగకుండా చర్యలు తీసుకోవాలని విశ్వహిందూ పరిషత్ మరియు బజరంగ్ ఆధ్వర్యంలో కోరారు.ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ నాయకులు జగన్నాథ ఆచారి బోయ శిను, వి గాది లింగ సిద్ధప్ప శేఖన్న మహదేవ కార్తీక్ మరియు వివిధ గ్రామాల హిందూ బంధువులు తదితరులు పాల్గొన్నారు.

### డిఎస్‌సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా

## పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**

**కర్నూలు జూన్ 06 సూర్య న్యూస్:** డిఎస్‌సి పరీక్షలను పొరపాట్లకు తావు లేకుండా పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. రాష్ట్రవ్యాప్తంగా జూన్ 6 నుండి 30 వ తేదీ వరకు డిఎస్‌సి పరీక్షలు నిర్వహిస్తున్న నేపథ్యంలో, స్థానిక జి.పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ కల్పించిన వసతులను, పరీక్ష నిర్వహణను, బందోబస్తును పరిశీలించారు.అభ్యర్థులకు ఏమాత్రం ఇబ్బంది కలగకుండా అన్ని వసతులను కల్పించాలని





ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద కట్టుదిట్టంగా బందోబస్తును ఏర్పాటు చేయాలని కలెక్టర్ పోలీస్ అధికారులను ఆదేశించారు.జిల్లాకు సంబంధించి మొత్తం 17 సెంటర్ లలో డిఎస్‌సి పరీక్షలు జరుగుతున్నాయని, మొత్తం 55 వేల 177 మంది అభ్యర్థులు ఈ పరీక్షలకు హాజరు అవుతున్నారని కలెక్టర్ తెలిపారు.

### మార్గదర్శి - బంగారు కుటుంబం (P4-Policy) కింద పర్వతారోహకుడు సురేష్‌కి

# ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ఆర్థిక చేయూత

**జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా**

**కర్నూలుజూన్ 06సూర్య న్యూస్** మార్గదర్శి – బంగారు కుటుంబం (P4-Policy) కింద పర్వతారోహకుడు సురేష్ కి ఆర్సెల్ మిట్టల్ కంపెనీ వారి ద్వారా రూ. 4 లక్షల ఆర్థిక సాయానికి సంబంధించిన చెక్ ను జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అందించారు.శుక్రవారం కర్నూలు జిల్లా గోనెగండ్ల మండలానికి చెందిన సురేష్ బాబు అనే పర్వతారోహకుడికి మార్గదర్శి – బంగారు కుటుంబం (P4-Policy) కింద ఆర్సెల్ మిట్టల్ కంపెనీ వారు అందించిన రూ.4 లక్షల చెక్కును జిల్లా కలెక్టర్ అందచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూపి 4 పాలసీ కింద రాష్ట్ర ప్రభుత్వం



మార్గదర్శి – బంగారు కుటుంబం ద్వారా పేదలను ఆదుకునేందుకు చర్యలు తీసుకుంటోందన్నారు.ఇందులో భాగంగా పర్వతారోహకుడు జి.సురేష్ బాబు కు ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ద్వారా ఆర్థిక సాయం అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు రాజా మహేంద్రనాథ్, ఆర్సెల్ మిట్టల్ కంపెనీ ప్రతినిధులు లక్ష్మీకాంత్, శ్రీధర్, సి.పి.ఓ హిమ ప్రభాకర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఐయంఏ - ఐసిడియస్ సహకారంతో

# ఘనంగా అనుబంధ ఆహార దినోత్సవం

**హిందూపురం** : స్థానిక పట్టణంలో ఐయంఏ భవనంలో ఐయంఏ - ఐసిడియస్ సహకారంతో ఘనంగా అనుబంధ ఆహార దినోత్సవం కార్యక్రమం శుక్రవారం నిర్వ



హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మునిసిపల్ చైర్ పర్సన్ డి.ఈ. రమేష్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మునిసిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ పిల్లలు సంపూర్ణ ఆరోగ్యముతో ఎదగడానికి మొదటి 6 నెలలు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలి. పిల్లలు 6 నెలలు వయస్సు దాటిన తరువాత తల్లి పాలతో పాటు ఇంటిలో వండిన అదనపు ఆహారము అందించడం చాలా ముఖ్యమని, మంచి పోషకాహారం ఉండే ఆహార పదార్థాలను తీసుకోవాలని తెలియజేశారు. అనంతరం పిల్లలకు అన్నప్రాసన చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు కేశవులు, సుప్రవీణ్, రామచంద్ర, వెంకటేశ్వర్లు, నరసింహ రావు, ఐసిడిఎస్ సీడీపీఓ శాంతి మరియు ఐసీడీఎస్ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

## మళ్లాకాలువ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నియోజకవర్గ

# ఇన్చార్జ్ హరీష్ బాబు

**వాల్మీకి మహర్షి ధర్మబోధలు సమాజానికి మార్గదర్శకం -హరీష్ బాబు**

**గ్రామ ప్రజలకు సేవలందించడంలో పారదర్శకత మరియు సమయపాలన తప్పనిసరి - సచివాలయ సిబ్బందితో హరీష్ బాబు**

**రైతుల కోసం సమర్థ విత్తన పంపిణీపై ప్రత్యేక దృష్టి సారించాలి-హరీష్ బాబు**

**రైతు సంక్షేమమే గ్రామ అభివృద్ధికి పునాది -హరీష్ బాబు.**

**ధర్మవరం** : ధర్మవరం రూరల్ మండలంలోని మళ్లాకాలువ గ్రామంలో వాల్మీకి మహర్షి విగ్రహ స్థాపనకు భూమి పూజ కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించబడింది.





ఈ కార్యక్రమానికి వాల్మీకి సోదరుల ఆహ్వాన మేరకు ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ముఖ్య అతిథిగా హాజరై, పూజ కార్యక్రమంలో పాల్గొ న్నారు. వాల్మీకి మహర్షి జీవితం, ధర్మబోధ, సమాజ సేవపై హరీష్ బాబు తమ ప్రసంగంలో వివరించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు గ్రామ సచివాల యాన్ని సందర్శించి అక్కడి ఉద్యోగులతో సమావేశమ య్యారు. గ్రామ ప్రజలకు సేవలందించడంలో పారదర్శకత మరియు సమయపాలన తప్పనిసరి అని సిబ్బందికి సూచించారు. ప్రజల అవసరాలకు అందుబాటులో ఉండాలని, సమస్యలు ఎదురైన వెంటనే పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని సలహా ఇచ్చారు. తదుపరి, రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని వేరుశెనగ విత్తనాల పంపిణీ పరిస్థితిని తెలుసుకున్నారు. విత్తనాల అందుబాటు, పంపిణీ విధానం, రైతులకు ఇవ్వాల్సిన సమాచారం వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. రైతులకు విత్తనాలు సకాలంలో, సముచితంగా అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు. రైతు బాగుంటేనే గ్రామ అభివృద్ధి సాధ్యమవుతుంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల అధ్యక్షులు గొట్లూరు చంద్ర, పలువురు గ్రామ పెద్దలు, వాల్మీకి సోదరులు, బీజేపీ కార్యకర్తలు, స్థానిక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా

# నిర్వహించాలి

**జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.**

**అనంతపురం** : ఈనెల 8వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు.





శుక్రవారం అనంతపురం నగర శివారులో ఉన్న శిల్పారా మంలో ఈనెల 8వ తేదీన నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి సంబం ధించిన ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో భాగంగా రాష్ట్ర షెడ్యూల్ మేరకు ఈనెల 8వ తేదీన సోమవారం ఉదయం నిర్వహించే జిల్లా స్థాయి యోగాంధ్ర కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఆయుష్ శాఖ, స్పోర్ట్ అథారిటీ, టూరిజం శాఖ, మున్సిపాలిటీ, వైద్య ఆరోగ్యశాఖ, ఆర్డీవో, తదితర అన్ని శాఖల అధికారులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించేందుకు కోసం అవగాహన కల్పించాలన్నారు. శిల్పారామాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, బాగా తయారు చేయాలని, పెయింటింగ్ వేయాలని, మొక్కలు నాటి పచ్చదనం పెంచాలన్నారు. పర్యాటక ప్రాంతమైన శిల్పారామంలో యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు ఆయా శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవనాయుడు, నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, ఎస్ఈ చంద్రశేఖర్, జిల్లా టూరిజం అధికారి జయ కుమార్ బాబు, డిఎంహెచ్ఓ డా. ఈబి.దేవి, తహసీల్దార్ హరికుమార్, ఆయుష్ అధికారులు డా. భాస్కర్, డా. లాల్యా నాయక్, యోగా గురువు కృష్ణవేణి, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రాప్తాడు నియోజకవర్గంలో పరిటాల బ్రాండ్....

# శాశ్వతంగా ఉండేలా చేస్తాం

**మార్కెట్ యార్డ్ కమిటీ ప్రమాణస్వీకారోత్సవంలో ఎమ్మెల్యే పరిటాల సునీత**

**కక్కలపల్లి టమోటా మార్కెట్ లో అట్టహాసంగా ప్రమాణస్వీకారోత్సవం**

**రాప్తాడు నుంచి భారీ ఊరేగింపుతో ఎంపీ పార్థసారథి, ఎమ్మెల్యే సునీత, శ్రీరామ్ కు ఆహ్వానం**

**త్వరలోనే రాప్తాడుకు వ్యవసాయ మార్కెట్ యార్డు తీసుకొస్తాం.. పరిటాల సునీత**

**రైతులకు నిరంతరం అందుబాటులో ఉండాలన్న పరిటాల శ్రీరామ్**

**రాప్తాడు** : రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధిలో పరిటాల అనే బ్రాండ్ శాశ్వతంగా ఉండేలా పని చేస్తామని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు మార్కెట్ యార్డ్ ఛైర్మన్ తో పాటు









ఇతర కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారోత్సవం అట్టహాసంగా సాగింది. ఈ కార్యక్రమానికి వచ్చిన హిందూపురం పార్లమెంట్ సభ్యులు బి కే పార్థసారథి, ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు టీడీపీ నాయకులు ఘన స్వాగతం పలికారు. భారీ గజమాలలు వేసి తమ అభిమానం చాటుకున్నారు. అనంతరం అక్కడి నుంచి భారీ ఊరేగింపుగా కక్కలపల్లి టమోటా మార్కెట్ వరకు వచ్చారు. అనంతరం ప్రమాణస్వీకారోత్సవం పండుగ వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి వేలాదిమంది కూటమి నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ నూతన మార్కెట్ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. రాప్తాడు నియోజకవర్గంలో విస్తృతంగా పంట సాగు ఉందని.. అయితే ఎంత ఖర్చు పెట్టి పంటలు సాగు చేసినా సరైన గిట్టుబాటు ధరలు లేక రైతులు నష్టపోతుంటారన్నారు. ఇలాంటి సమయంలో మార్కెట్ యార్డ్ కమిటీ సభ్యులు చొరవ తీసుకుని రైతులకు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. మార్కెట్ యార్డ్ కార్యాలయంలో కూర్చుని ఉండకుండా నిరంతరం హార్టీకల్చర్, వ్యవసాయశాఖ అధికారులను సమన్వయం చేసుకుని గ్రామాల్లో పర్యటించాలన్నారు. ఏప్రాంతంలో ఎక్కువగా ఏ పంట సాగు చేస్తున్నారో అక్కడ దిగుబడులు ఇతర ప్రాంతాలకు ఎలా తరలించాలన్నది సూచనలు, సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ముందు జగన్ని గద్దె దించేందుకు ఏ విధంగా పోరాటం చేశారో.. ఇప్పుడు రైతుల కోసం అదే తరహాలోనే పని చేయాలన్నారు. గతంలో ఉన్న వారు సరిగా పని చేయలేదు కాబట్టే మీకు ఇప్పుడు అవకాశం వచ్చిందన్నారు. మీకు ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారం ఎప్పటికీ ఉంటుందని.. రైతుల కోసం పని చేయాలని శ్రీరాం సూచించారు. మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఇప్పుడు మార్కెట్ యార్డ్ కమిటీలో స్థానం దక్కిన ప్రతి ఒక్కరూ ఆ పదవులకు వన్నె తెచ్చే విధంగా పని చేయాలన్నారు. గతంలో ఎక్కువ మంది పోటీ ఉండటం వలన



చివరి వరకు కమిటీ ఏర్పాటు కాలేదని.. చివర్లో పదవులు ఇచ్చినా.. సమయం తక్కువగా ఉండటం వలన సరిగా పని చేయలేకపోయారన్నారు. ఇప్పుడు మీకు నాలుగేళ్ల సమయం ఉంటుందని.. కచ్చితంగా రైతులకు ఉపయోగపడే విధంగా పని చేయాలన్నారు. రాప్తాడు నియోజకవర్గంలో విస్తృతంగా పంటలు సాగు ఉన్న నేపథ్యంలో ప్రత్యేకంగా మార్కెట్ యార్డ్ అవసరం అన్నారు. గొందిరెడ్డిపల్లి దగ్గర 30ఎకరాల స్థలం ఉందని.. ఇప్పటికే కలెక్టర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లామన్నారు. కచ్చితంగా త్వరలోనే మార్కెట్ యార్డు వస్తుందని..అప్పటి వరకు రాప్తాడులో కార్యాలయం ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నూతన కమిటీ సభ్యులంతా నిరంతరం రైతులు పండిస్తున్న పంటలను పరిశీలించాలని.. వారు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు వచ్చేలా చూడాలన్నారు. ఒక రైతుకు ఒక పంటలో బాగా లాభం వస్తే.. మిగిలిన వారు కూడా ఒకే సమయంలో ఒకే రకమైన పంటలు వేయడం వలన గిట్టుబాటు ధరలు ఉండటం లేదన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకుని రైతులకు వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని సలహాలు ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశాలు నిర్వహించి.. రైతులకు ఏం కావాలన్నది తమ దృష్టికి తీసుకొస్తే.. కచ్చితంగా వాటిని ఎంపీ సాయంతో ప్రభుత్వానికి నివేదిస్తామన్నారు. గతంలో ఫ్యాక్షన్ ప్రాంతంగా ఉన్న రాప్తాడుకు ఓ వైపు హంద్రీనీవా, మరోవైపు పీఏబీఆర్ నీరు తీసుకొచ్చి రైతులు పంటలు పండించుకునే విధంగా చేశామన్నారు. ఇప్పుడు రాప్తాడు వ్యవసాయంలో అగ్రగామిగా ఉందని రానున్న రోజుల్లో ఇంకా అభివృద్ధి పనులు చేయాల్సి ఉందని.. పరిటాల అనే బ్రాండ్ గుర్తుండేలా పనులు ఉంటాయని ఎమ్మెల్యే సునీత స్పష్టం చేశారు. మరోవైపు ప్రమాణస్వీకారం అనంతరం ఛైర్మన్ సుధాకర్ చౌదరి, ఇతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ పరిటాల కుటుంబాన్ని తమ జీవితంలో మర్చిపోమని... రైతుల కోసం శక్తివంచన లేకుండా పని చేసి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకొస్తామన్నారు...

**మార్కెట్ ఆదాయాన్ని పెంచండి...రైతులకు ఉపయోగపడే పనులు చేయండి.. ఎంపీ పార్థసారథి...** రాప్తాడు వ్యవసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ ప్రమాణ స్వీకారోత్సవంలో పాల్గొన్న హిందూపురం ఎంపీ పార్థసారథి మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన కమిటీకి కొన్ని సూచనలు చేశారు. ఈ ప్రాంతంలో వ్యవసాయం ఎక్కువగా ఉందని ఇక్కడ మార్కెట్ ఆదాయాన్ని పెంచుకునే వనరులు కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. ఇలాంటి సమయంలో కమిటీ సభ్యులు దీనిపై దృష్టి సారించి మార్కెట్ వచ్చిన తర్వాత దానిని అభివృద్ధి చేసే విధంగా చూడాలన్నారు. తద్వారా వచ్చిన డబ్బును రైతులకు ఉపయోగించాలని సూచించారు. గత ఐదేళ్లలో రాక్షస పాలన సాగిందన్నారు. ఎక్కడ ప్రజలకు ఉపయోగపడే పని చేయకుండా దాడులు అరెస్టులతో రెచ్చిపోయారన్నారు. అందుకే వారిని ప్రజలు పక్కన పెట్టారన్నారు. వారు చేసిన పని వల్ల రాష్ట్రం అభివృద్ధిలో వెనుకబడిందని.. ఇప్పుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎంతో కృషి చేస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టుని త్వరలోనే పూర్తి చేసి అన్ని ప్రాంతాలకు మీరు తీసుకొస్తారన్నారు. ప్రస్తుతం పరిశ్రమలు కూడా ఎక్కువగా వస్తున్నాయని మన పిల్లలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తోందన్నారు.

## శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వారి వార్షికోత్సవ

# వేడుకలకు హాజరైన-హరీష్ బాబు

**సంస్కృతి ప్రతిబింబించే నాట్య కళలకు ప్రోత్సాహం అవసరం-హరీష్ బాబు**

**నాట్య ప్రదర్శనలతో మేధస్సు వికాసం - హరీష్ బాబు సందేశం**

**ధర్మవరం** : పట్టణంలోని పుణ్యక్షేత్రమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో శుక్రవారం శ్రీ లలిత నాట్య కళా నికేతన్ వారి వార్షికోత్సవ వేడుకలు అంగరంగ



వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలు నాట్య విద్యార్థులకు నిర్వహించిన 45 రోజుల వేసవి శిక్షణా శిబిర ముగింపు కార్యక్రమానికి సంబంధించి ఘనంగా జరగడం విశేషం. ఈ కార్యక్రమానికి శ్రీ లలిత నాట్య కళా నికేతన్ అధినేత బాబు బాలాజీ దత్తలూరి అధ్యక్షత వహించగా, వారి ఆహ్వానంపై ముఖ్య అతిథిగా మంత్రి సత్య కుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ %-% భరత నాట్యంలాంటి ప్రాచీన భారతీయ నాట్య కళలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. ఇవి భవిష్యత్తు తరాలకూ మార్గదర్శకంగా నిలుస్తాయి. చిన్నారులు ఈ విద్యను నేర్చుకుంటూ, ప్రదర్శనలు ఇస్తున్న తీరు గర్వకారణం, అని ప్రశంసించి. ప్రతిభను వెలికితీసేలా రూపొందించిన శిక్షణా శిబిరానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, బీజేపీ రూరల్ మండల అధ్యక్షుడు గొట్లూరు చంద్ర, చెన్నమ్మశెట్టి జగదీశ్, పోతుకుంట రాజు, జూటూరు వెంకటేష్, స్థానిక ప్రముఖులు, తల్లిదండ్రులు, నాట్యప్రేమికులు భారీగా పాల్గొన్నారు.

## భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి ఉత్సవాలు

# ఘనంగా నిర్వహిద్దాం

**సత్య సాయి బాబా నడయాడిన చిత్రావతి నదిని అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్దుదాం**

**జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ కార్యాలయంలో పుట్టపర్తి అభివృద్ధిపై జోయాలుకాస్ జ్యువలరీ ప్రతినిధులు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి**




**పుట్టపర్తి** : పుట్టపర్తిని పర్యాటకంగా మరింత అభివృద్ధి చేయండి పల్లె సింధూర రెడ్డి పుట్టపర్తిని పర్యాటకంగా అభివృద్ధి చేయడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా నేడు ప్రముఖ జయాలుకాస్ జ్యువలరీ కంపెనీ ప్రతినిధులు కోటి రూపాయలతో పలు అభివృద్ధి కేషన్ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు వచ్చారని. వాణిజ్య సంస్థల సామాజిక బాధ్యత నిధి ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని ప్రముఖ కంపెనీలను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి కోరారు. శుక్రవారం పుట్టపర్తి లోని జిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ కార్యాలయంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, అధ్యక్షతన జోయాలుకాస్ జ్యువలరీ ప్రతినిధులు టూరిజం ఇరిగేషన్ జిల్లా అధికార యంత్రాంగం తో పుట్టపర్తి అభివృద్ధిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి ఉత్సవాలు సందర్భంగా పలు అభివృద్ధి పనులకు తమ వంతు చేయుతనివ్వాలని పలు కార్పొరేట్ సంస్థలను ఎమ్మెల్యే కోరారు. పుట్టపర్తిని పర్యాటకంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ప్రధాన ధ్యేయంగా ముందుకు సాగుతున్నామని అందులో భాగంగా ప్రకృతభంగా సత్య సాయిబాబా నడవడానికి చిత్రావతి నదిని అత్యంత సుందరీ కారణంగా తీర్చిదిద్ది ఫుట్పాత్తులు లైటింగ్స్ పర్యాటకులను ఆకట్టుకునే విధంగా పార్కులు వంటివి అభివృద్ధి పనులకై శ్రీకారం చుడుతున్నామని తెలియజేశారు.

# శ్రీ సత్యసాయి జిల్లాలో పారదర్శకంగా పోలీసులు బదిలీలు...

**జిల్లాలోని ఏ.ఎస్.ఐ లు, హెడ్ కానిస్టేబుళ్లు, కానిస్టేబుళ్ల బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించిన జిల్లా ఎస్.పి**

**ఐదేళ్లు పూర్తి చేసుకున్న వారికి స్థాన చలనం...**

**పుట్టపర్తి** : జిల్లాల ఒకే చోట ఐదేళ్లు పూర్తి చేసుకున్న పోలీస్ సిబ్బందిని పారదర్శకత, నిబంధనల ప్రకారం సీనియార్టీ ఆధారంగా వారు కోరుకున్న చోటుకే జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న స్థాన చలనం చేశారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో 12, ఏ.ఎస్.ఐ లు, 18, మంది హెడ్ కానిస్టేబుళ్లు, 30,మంది కానిస్టేబుళ్లకు జిల్లా ఎస్పీ శ్రీమతివి.రత్న కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహించి బదిలీ చేశారు. ఒకే పోలీస్ స్టేషన్లో ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సిబ్బంది జాబి తాను సిద్ధం చేసి కౌన్సిలింగ్ కు పిలిచారు. ముందుగా ఐదేళ్లు పూర్తి చేసుకున్న సీనియార్టీ జాబితా తో





పాటు ఖాళీలను ప్రొజెక్టర్ పై ప్రదర్శించారు. జిల్లాలో ఉన్న సిబ్బంది ఖాళీలను అందులో చూపించారు. బదిలీల ప్రక్రియకు కొలమానమైన నిబంధనలు జిల్లా ఎస్పీ స్పష్టంగా సిబ్బందికి వివరించారు. అనంతరం సీనియార్టీ ప్రకారం నిబంధనలు అనుసరించి సిబ్బంది కోరుకున్న చోటుకి బదిలీ చేశారు. బదిలీల ప్రక్రియ పారదర్శకంగా జరగడంతో సిబ్బంది సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ బదిలీల కౌన్సిలింగ్ కార్యక్రమంలో ఏవో సుజాత, సూపరిండెంట్ మల్లికార్జున, ఎస్బి సిఐ బాలసుబ్రహ్మణ్యం రెడ్డి, ఆర్. ఐ. మహేష్,, సిబ్బంది పాల్గొన్నారు.